రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-సంగారెడ్డి



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ బర్త్డే సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబికంలో చిరంజీవి అభిమాన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.కె. లడ్డూ చిరు 58 టైమ్స్ బ్లడ్ టీం రామ్ చరణ్ సంగారెడ్డి ఇంచార్జీ డప్పు అరవింద్ మెగా అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జీ రాజు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ 1

మెదక్

సోమవారం | 24 మార్చి 2025 | www.navatelangana.com

డంపింగ్‌యార్డ్ ఎత్తివేసేలా భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమం

నవతెలంగాణ-గుమ్మడిదల



ప్యారానగర్ డంపింగ్‌యార్డ్ ఎత్తివేసే దిశగా భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మండల జేఏసీ, ప్రజా సంఘాల నాయకులు పోరాట వేదికగా ప్రకటించారు. డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నిరవధిక నిరసన సమ్మె ఆదివారానికి 47వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న వారు మాట్లాడుతూ.. నేడు హైదరాబాద్ ధర్నాచౌక్ వద్ద 100 మందితో ధర్నాకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. అంతకంటే ఎక్కువ మంది రైతులు ధర్నాచౌక్‌కు వెళ్లకుండా ప్రభుత్వం అడ్డంకులు కలిగించే అవకాశనం ఉన్నదన్నారు. అయినప్పటికీ ప్రణాళిక బద్ధంగా గుమ్మడిదల మండలం నల్లవల్లి, కొత్తపల్లి, మంబాపూర్, గుమ్మడిదల రైతుసంఘాల నాయకులు, మహిళలు భారీ ఎత్తున తరలి వెళ్లాలన్నారు. డంపింగ్‌యార్డ్ ఏర్పాటు వల్ల కలిగే నష్టాల గురించి ప్రభుత్వానికి తెలిసేలా స్వచ్ఛందంగా ధర్నాచౌక్‌కు తరలిరా వాలన్నారు. అసెంబ్లీ సాక్షిగా డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటన చేయాలన్నారు.

నల్లవాల్లి వాసి ఆకస్మిక మృతి

- డంపింగ్‌యార్డ్ ఏర్పాటు చేస్తున్నారనే మనస్తాపంతోనే మృతి : మృతుని కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-గుమ్మడిదల



దంపింగ్‌యార్డ్‌కి వ్యతిరేకంగా సమ్మెలో కృష్ణ

మండలంలోని నల్లవెల్లి గ్రామానికి చెందిన చాకలి కృష్ణ(53) ఆదివారం మృతి చెందాడు. కృష్ణకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. తనకున్న భూమిని అమ్మి కూతుర్ల వివాహం చేయాలని కృష్ణ అనుకున్నాడు. అయితే ఇటీవలే భూముల ధరలు తగ్గిపోయాయి. దానికి తోడు ప్యారానగర్‌లో డంపుయార్డ్ ఏర్పాటు చేస్తుండడంతో ధరలు మరిం త పడిపోయాయి. దాంతో తీవ్ర మనస్తాపానికి గురై కృష్ణ మృతి చెందినట్టు అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. కాగా వారి కుటుంబానికి సీపీఐ(ఎం) కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కే.రాజయ్య ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మల్లన్న ఉత్సవాలకు హాజరవ్వాలని కార్పొరేటర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం మున్సిపల్ మాదారంలో ఈనెల 27 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించ తలపెట్టిన మల్లన్న స్వామి ఆలయ జాతర మహోత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని పటాన్‌చెరువు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్‌కు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. మాదారం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్, ఆలయ కమిటీ ప్రతినిధి బృందం ఆధ్వర్వంలో మెట్టుకుమార్ యాదవ్‌ను ఆదివారం ప్రత్యేకంగా కలిసి ఆహ్వానాన్ని అందజేశారు.

రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 70 మంది రక్తదానం చేశారు. భారతదేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన సమరయోధులు సుఖదేవ్ థపర్, భగత్‌సింగ్, శివరాంరాజు గురుల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు జోగిపేట ఎస్సై పాండు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఎస్ఐ పాండు ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో పెద్దఎత్తున రక్తం ఇచ్చేందుకు యువకులు, ప్రజాప్ర తినిధులు ముందుకు వచ్చా రు. ఈ సందర్భంగా ఎస్ఐ పాండు మాట్లాడుతూ రక్తం ఇచ్చేందుకు పెద్దసంఖ్యలో రావడం అభినందనీయమన్నారు. మన రక్తం మనల్ని బతికిస్తుందని, ప్రాణ పాయ స్థితిలో ఉన్న ఇతరులకు జీవనం నిలబెడుతుందన్నారు. ప్రాణాలను తిరిగి చ్చే రక్తాన్ని దానం చేయడం మహాదానమన్నారు. ఈ మహా రక్తదాన శిబిరానికి విశేష స్పం దన లభించింది. యువత, యువకులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో విచ్చేసి శిబిరంలో రక్తదానం చేశారు. ఎస్ఐ పాండు, ఏఎస్ఐలు అంజయ్య, గౌసొద్దీన్, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది రక్తదాన శిబిరంలో రక్త దానం చేశారు. రక్తదానం ఇచ్చిన వారందరికీ ఎస్ఐ పాండు సర్టిఫికెట్లు అంద జేశారు.సంగారెడ్డి జనరల్ ఆసుపత్రి ప్రభుత్వబ్లడ్‌బ్యాంక్ వారు రక్తాన్ని సేకరించారు.

విన్నర్ ఎన్ఎంహెచ్8352తో అధికదిగుబడులు



నవతెలంగాణ-కొండపాక

నూజివీడు వారి విన్నర్ ఎన్ఎంహెచ్8352తో నూతన వంగడంతో మొక్కజొన్న పంటలో అధిక దిగబడులు సాధించొచ్చని కంపెనీ ప్రతినిధి టీఎం ప్రవీణ్‌రెడ్డి అన్నారు. కొండపాక మండలంలోని అంకిరెడ్డిపల్లిలో నూజివీడు సీడ్స్ వారి విన్నర్ ఎన్ఎంహెచ్8352 పంట పొలం వద్ద ఆదివారం క్షేత్రస్థాయి ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. నూజివీడు సీడ్స్ గత 50 ఏండ్లుగా రైతులకు నూతన మరియు ఆధునిక సాంకేతికతలను అందిస్తున్నదన్నారు.తద్వారా రైతులకు ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతున్నాయన్నారు. కాగా ఎన్ఎంహెచ్8352 నూతనం వంగడంలో మొక్కజొన్న గాలి, వర్షాలకు నేలకొరగకుండా ఉంటుందన్నారు.కంకి చివరి వరకు గింజలు నిండి ఉండి ఏకరీతి కంకి కలిగి ఉంటుందన్నారు. అధిక షెల్లింగ్ శాతం ఉండడంతో అధిక దిగుబడి వస్తుందన్నారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో మోస్తారు వర్షం



నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్దా, మనూర్ మండల పరధిలోని పలు గ్రామాల్లో ఆదివారం మోస్తారు వర్షం కురిసింది. ఈ అకాల వర్షాలతో చేతికొచ్చిన జొన్న మొక్క జొన్న పంటలు దెబ్బతి ంటాయని రైతు లు ఆందోళన చెందుతున్నారు. ఇప్ప టికీ వర్షం తీవ్రత తక్కు వగానే ఉన్నదని..కానీ ఇలాగే వర్షం పడితే మాత్రం పంటలు దెబ్బతింటాయని రైతులు వాపోతున్నారు.

అంబేద్కర్‌ని అవమానించడం అంటే దేశాన్ని అవమానించినట్లే



నవతెలంగాణ-రామచంద్రాపురం

రాజ్యాంగం రాసిన అంబేద్కర్ విగ్రహాలకు చెప్పుల దండలు వేసి అవమానించడం అంటే భారతదేశాన్నే అవమానించినట్లు అవుతుందని బీహెచ్ఈఎల్ తెలంగాణ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షడు సురేందర్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం దూబచర్లలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండలు వేసి దేశ పరువు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్‌కు వరుసగా జరుగుతున్న అవమానాలను దేశానికి జరుగుతున్న అవమానంగా భావించి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ఘటనలకు ప్రత్యేక ఉరిశిక్ష, జీవిత ఖైదీ వంటి శిక్షలు ఉంటాయని ప్రకటన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం పైన యావత్ భారత దేశపాలన కొనసాగుతున్నదని.. అలాంటి మహనీయుడిని అవమానిస్తే ప్రభుత్వాలు మౌనం దాల్చడం సరికాదన్నారు.

మహనీయుల జయంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



ఏప్రిల్ మాసంలో జరిగే మహనీ యులు పూలే, అంబేద్కర్ జయంతులను జయప్రదం చేయాలని వివిధ ప్రజా సంఘాల, సామాజిక సంఘాల నాయక ులు కాన్సిరాం, కొఠారి నరసింహులు, భీమ్సేన,పండారి, యస్, నర్సింలు, రమేష్, జంబల్ సంతోష్, మహిపాల్, రఘు, గణపతి, ప్రశాంత్, ఏక్నాథ్, విజయ్ పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ భవన్లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఏప్రిల్ ఒకటో తేదీన స్థానిక అంబేద్కర్ భవన్‌లో జయంతుల సందర్భంగా అన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి అన్ని ప్రజాసంఘాల నాయకులు యువకులు, మేధావులు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

వివాహేతర సంబంధం నేపథ్యంలో భర్తపై హత్యాయత్నం

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పెద్దగోపులారం గ్రామానికి చెందిన పంచాయతీ సెక్రటరీ కొంశెట్పల్లి రవిపై ఈనెల 22న థార్ కారుతో ఢీకొట్టి హత్యా ప్రయత్నం జరిగింది. అతడు ప్రమాదం నుంచి తప్పించుకుని మునిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేసిన పోలీసులు.. అతడి భార్య హరిత వివాహేతర సంబంధం నేపథ్యంలో స్నేహితులతో కలిసి రవిని హతమార్చడానికి ప్రయత్నించిందని గుర్తించారు. దాంతో ఆమెతోపాటు స్నేహితులు మిరుదొడ్డికి సాయి ప్రదీప్, దాసోజు సాయికిరణ్ లను అరెస్ట్ చేసి సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చినట్టుఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య రావొద్దు

- రాజీవ్ యువ వికాసంలో యువతకు ఉపాధి
- పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక
- ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ
- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గంలోని మూడు జిల్లాల్లో ఉన్న ఏడు మండలాల్లో వేసవి కాలం దృష్ట్యా తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల అడిషనల్ కలెక్టర్‌లు, జిల్లా, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటరీలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డుతూ.. గ్రామాల్లో తాగు నీటితో పాటు ఇతర ఏ సమస్యలు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యనా దృష్టికి తీసుకురాకుండా అధికారులు సమస్య పరిష్కారం చేయకుండా ప్రజలు ఇబ్బందులు పడితే అధికా రులదే బాధ్యత అని హెచ్చరించారు. గ్రామాల్లో తాత్కాలిక బావులు, బోర్లను తీసుకొని పైప్ లైన్ మోటార్లు బిగించి నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. ఎల్కతుర్తి మండలం ధామర గ్రామంలో మంచి నీటికి ఇబ్బందులు ఉండడం ధర్మసాగర్ నుంచి దామర పైప్ లైన్ వేయడానికి మంత్రి తక్షణమే రూ.20 లక్షలు మంజూరు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలన్నారు. నవాబ్ పేటలో వాగులో ఉన్న బావి నుండి పైప్ లైన్ కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలి పారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియకు ఎంపిక ప్రాసెస్ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు రైతులకు ఇబ్బం దులు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం గురించి గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉప యోగించుకునేల అవగాహన కల్పించాలనీ సూచించారు. నియోజక వర్గంలో ఉన్న ఈజీఎస్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక హుస్నాబాద్ నియోజకవర్గం లోని 250 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సిద్ధిపేట కలెక్టర్ ఎం మన్ చౌదరి, హనుమకొండ, కరీంనగర్ మూడు జిల్లాల అడిషన ల్ కలెక్టర్లు, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కాటమయ్య రక్షక కవచం ప్రమాదలకు రక్ష : మంత్రి

రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ప్రమాదాలు జరగకుండా ఉండేలా కాటమయ్య రక్షక కవచాలను అందిస్తున్నామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ తిరుమల గార్డెన్స్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సిద్దిపేట ఆధ్వర్యంలో కాటమయ్యా రక్షక కవచములు (సేఫ్టీ కిట్స్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో 300, రెండ దశలో 500 కిట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. రక్షక కవచాలు పెట్టుకొని తడిచెట్లు ఎక్కితే ప్రమాదం జరగద న్నారు. జూన్ తరువాత తెలంగాణ లో 40 లక్షల తాటి ఈత మొక్కలు పెంపకం జరుగుతుందన్నారు. ఫారెస్ట్, ఎక్సైజ్ ,పంచాయతీ రాజ్ శాఖ చెట్లు పెంచి పెరగడానికి నీళ్ళు పోయడానికి గీతా పారిశ్రామిక శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు.గీత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

-ఏసీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన మంత్రి

హుస్నాబాద్ లోని వైశ్య భవనం ఏసీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏసీ కమ్యూనిటీ హాల్ కు రూ.45 లక్షలు మంజూరు చేసిందన్నారు. హుస్నాబాద్‌లో పలు ఇన్స్టూట్‌లు, పరిశ్రమలు వస్తున్నాయని, వ్యాపారాలు మరింత అభివృద్ధి జరగాలని కోరారు. హుస్నాబాద్‌లోనే అన్ని రకాలుగా దొరికేలా వ్యాపారాలు ఉండాలన్నారు. అందరూ హుస్నాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఆర్యవైశ్య సంఘం నేతలు పాల్గొన్నారు.



నర్సారెడ్డి చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు

- మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-గజ్వేల్



మాజీ సీఎం కేసీఆర్‌పై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి చేస్తున్న పోరుబాట పాదయాత్రకు ఆదివారం షామీర్ పేట శివారులో సంఘీభావం ప్రకటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన పథకాలు, వివిధ శాఖలో చోటుచేసుకున్న అవినీతిపై విచారణ జరుగుతున్నట్లు స్పష్టం చేశారు. మళ్లీ అధికారంలోకి వస్తామని ఆయన అనడం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను భ్రమల్లో ముంచడమేనని ఎద్దేవా చేశారు. గజ్వేల్ మాజీ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పేరిట గజ్వేల్ లో చేపట్టిన పథకాల్లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకోవడంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు కేసీఆర్ న్యాయం చేయాలన్నదే తన డిమాండ్ అని పేర్కొన్నారు. అంతేకాకుండా కేసీఆర్ ఫామ్‌హౌజ్ వీడి అసెంబ్లీకి రావాలని, గజ్వేల్ ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలన్నారు. స్పందించని పక్షంలో కేసీఆర్‌ను ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయాలని స్పష్టం చేస్తూ సోమవారం రాష్ట్ర గవర్నర్‌కు వినతి పత్రం అందించనున్నట్లు వివరించారు. కాగా నర్సారెడ్డి, అంక్షారెడ్డి చేపట్టిన పోరుబాట పాద యాత్రకు కార్పొరేషన్ చైర్మెన్లు కల్వ సుజాత, వెన్నెల, పీసీసీ ప్రతినిధి హరి వర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు భూంరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, తదితరులు సంఘీభావం ప్రకటించారు.

చిన్న ఉద్యోగమని చులకనగా చూడొద్దు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట



టాటా, బిర్లా వంటి పెద్ద పెద్ద బిలియనిర్లు చిన్న చిన్న జాబ్‌లతోనే జీవితం ప్రారంభించారని, చిన్న ఉద్యోగమని చులకన భావంతో చూడొద్దని, ఇంటిని వీడి అడుగు బయట పెట్టండని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు యువతకు సూచించారు. విపంచి కళానిలయంలో మహిళా జాబ్ మేళాలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవితంలో ఎవరైనా మొదటి అడుగుతోనే ప్రారంభిస్తారని, ఎన్నో విజయ గాథలు చూసి, చదివి అనుభవంతో చెప్తున్న అని అన్నారు. నీవు నీ కాళ్ళమీద నిలబడ్డ ప్పుడు మాత్రమే ప్రశ్నించగల్గుతావ్, బ్రతకగలుగుతావ్ అని, ఉద్యోగం నీలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది, ఇది మీకు జీవితంలో మొదటి అడుగు మాత్రమే అని, ఇందులో నాలుగు వేల ఉద్యోగాలు ఉన్నాయి, అవి సిద్దిపేట పిల్లలకు రావాలనే నా ఆలోచన, అందుకే జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళ ద్వారా జీవితంలో ముందుకు సాగాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సంవత్సరం ఉద్యోగాలు ఇస్తామని గొప్పలు చెప్పిందని, గత ప్రభుత్వంలో నోటిఫికేషన్ వేసినవాటికి సర్టిఫికెట్స్ మాత్రమే ఇచ్చి మేమే ఇచ్చావని చెప్పుకొంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 95శాతం స్థానికులకే ఉద్యోగాలు ఇచ్చామని, పేదరికం నుంచి వచ్చిన సల్మా నేహా అనే మహిళ నాలుగు ఉద్యోగాలు సాధించిందని గుర్తు చేశారు. అడుగు ముందుకు వేయండి మీకు ఎం ఇబ్బంది ఉన్న నేను చూసుకుంట అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుకు హుస్సేన్, జాబ్ మేళా నిర్వాహకులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ మతసామరస్యాన్ని పాటించాలి

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు

నవతెలంగాణ-సదాశివపేట



దేశ ప్రజలందరూ మతసామరస్యంతో కలిసిమెలిసి ఉండాలని.. భారత రాజ్యాంగాన్ని.. రాజ్యాంగంలో ఉన్న ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సోషలిజం అనే లక్ష్యాలను కాపాడాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. ఎంఆర్ఎఫ్ యూనియన్ మాజీ జాయింట్ సెక్రెటరీ హాజీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి గ్యాస్ ఆఫీస్ ఎదురుగా మజీద్ దగ్గర ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చుక్క రాములు హాజరై మాట్లాడుతూ.. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం శుభపరిణామ మన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని.. మతసామరస్యాన్ని పాటించా లన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సోషలిజం లక్ష్యాలను కాపాడ డంలో సీఐటీయూ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మతసామరస్యాన్ని పాటించాలని, దేశ అభివృద్ధి కోసం ముందు వరుసలో ఉండాలన్నారు. కొన్ని శక్తులు దేశంలో ప్రాంతాల, మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాయన్నారు. వాటిపట్ల ప్రజలందరూ అప్రవత్తంతో ఉండాలన్నారు. సదాశివపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు తనను ప్రత్యే కంగా ఆహ్వానించినందుకు ముస్లిం సోదరులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఇఫ్తార్ విందులో పాల్గొని జయప్రదం చేసినందుకు ఎంఆర్ఎఫ్ కార్మిక సోదరులం దరికీ.. ప్రతీ ఒక్కరికి ఆ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు, హాజీ, రాజు, శేఖర్, శ్రీనివాస్,లక్ష్మయ్య,గోవర్ధన్,కార్మికసోదరులందరూ పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారులకు రైతుబంధు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూస్వాములకు, రియల్ ఎస్టేట్ వ్యాపా రులకు రైతుబంధు ఇచ్చారని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. పదే ండ్ల బీఆర్ఎస్ పాలనలో భూస్వామ ులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, భూ దందాలు చేసే వారికి రైతుబంధు ఇచ్చి లాభం చేశారన్నారు. చిన్న సన్న కారు రైతులకు ఎలాంటి లాభం చేయలేదన్నారు. పైగా రైతుల సబ్సిడీని ఎత్తేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని ంటినీ మళ్లీ పునరుద్ధరిస్తున్నదన్నారు. భూమిలేని పేదలకు కూలి భరోసా అందిస్తున్నామన్నారు. గూడూరులో లిఫ్ట్ ఇరిగేషన్ ను గతంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందన్నారు. నల్లవాగు ప్రాజెక్ట్ ద్వారా గత ప్రభుత్వం 3000 ఎకరాలకు నీరు అందించారని.. ఇప్పుడు తమ కాంగ్రెస్ ప్రభుత్వం 5000 ఎకరాలకు అందిస్తున్నద న్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోతున్నా యని.. కొన్ని పంట లు ఎండితున్నాయని వాటికి నీరు అందే విధంగా చూస్తామన్నారు. రాజీవ్ యువ వికాస పథకం కింద యువతకు నాలుగు లక్షల వరకు రాయితీ రుణాలు అంది స్తున్నామన్నారు. అర్హులు దరఖాస్తు చేసుకో వాలన్నారు. మిషన్ భగీరథ నీళు రావడం లేదని తమ మీద బురద జల్లుతున్నారని.. గతంలోనే తమ హయాంలో ప్రజల కు నీళ్లు అందించామన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందును ఈనెల 27న సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో ఉంటుందని.. అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేటు, రమేష్ చౌహన్, తయర్ అలీ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనలో ముందుకు సాగాలి

- సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు
- పటాన్‌చెరు శ్రామిక్‌భవన్ నుంచి బీరంగూడ కమాన్ వరకు భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



భగత్‌సింగ్ ఆశయా సాధనలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆదివారం శ్రామిక్‌భవన్ ఎదుట భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీరంగూడ కమాన్ వరకు 100 బైకులతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు శ్రామిక్ భవన్ వద్ద చుక్క రాములు మాట్లాడుతూ.. భగత్‌సింగ్ ఆశయాల కోసం యువత కృషి చేయా లన్నారు. స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే బ్రిటిష్‌కు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడాడన్నారు. బ్రిటిష్‌అరాచకాలను చూడలేక దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని చిన్న వయస్సులోనే కోరుకున్నాడన్నారు. సోషలిజం భావాలు గల ఆలోచనతో ఉద్యమించాడన్నారు.మతతత్వ బీజేపీ ప్రస్తుతం భగత్‌సింగ్‌ను అడ్డుపెట్టుకొని యువతలోకి వెళ్లేందుకు కొత్త రకాల ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ప్రతీ ఒక్క అంశాన్ని మతతత్వం వైపు తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నదన్నారు.ఆనాడు అందరికీ సమాన హక్కులు గల రాజ్యం రావాలని భగత్‌సింగ్ కోరుకున్నాడని గుర్తు చేశారు. దేశం కోసం, దేశ స్వాతంత్రం కోసం భగత్‌సింగ్ తన చిన్నత నంలోనే ఉరికంభం ఎక్కాడన్నారు. ఇప్పటికీ యువతలో భగత్‌సింగ్ పేరు చెక్కు చెదరలేదని.. ఇంక్విలాబ్ జిందాబాద్ అన్న నినాదం భగత్‌సింగ్‌దేనన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం యువతను పక్కదారి పట్టించడానికి మతతత్వం వైపు తీసుకెళుతున్నదన్నారు. దేశంలో పెట్టుబడిదారుల సంఖ్య ఆస్తులు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. నిరు ద్యోగుల సంఖ్య లక్షల్లో ఉన్న ప్పటికీ వారి సమస్యలు పట్టిం చుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అందు కోసం భగత్‌సింగ్ ఆశించిన ఆశయాలతో కోసం, సోషలిజం స్థాపన కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కే.రాజయ్య, పార్టీ ఏరి యా కమిటీ కార్యదర్శినాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి, ఎస్ శ్రీనివాసరావు, పెంటయ్య, మూర్తి, జయరాం, జార్జ్, శ్యాంబాబు, శ్రీనివాస్, నరసింహ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అణగదొక్కుతున్న బీజేపీ..

నవతెలంగాణ-సంగారెడ్డి



స్వాతంత్ర సమరయోధులను అవమానిస్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించేలా కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రవర్తిస్తున్నదని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కుందన్ బాంక్వెట్ హాల్‌లో ఆదివారం డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'జై బాపు -జైభీమ్- జై సంవిధాన్ సమావేశానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనరెడ్డి, ఫిషరీస్ సొసైటీస్ చైర్మెన్ మెట్టు సాయి కుమార్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్‌లను బీజేపీ, ఆర్ఎస్ఎస్ అవ మాన పరుస్తున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడడంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా "జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్" అభియాన్ ర్యాలీ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ తోపాజి అనంత కిషన్, యూత్ కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, సీడీసీ చైర్మెన్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితులను కొట్టి కిడ్నాప్ చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



పుల్కల్ మండలం గోంగూలూరు గ్రామానికి చెందిన దళితుడు పల్లె సంజీవయ్య సోదరుడు పల్లే బాలయ్య, కొడుకు పల్లే క్రాంతిని కొట్టి కిడ్నాప్ చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, అత్యాయత్నం కేసు, కిడ్నాప్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. ఈ దాడిని ఖండిస్తూ కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. పుల్కల్ మండలం గొంగులూరు గ్రామంలో సర్వేనెంబర్ 794లో పల్లే సంజీవయ్య 6ఎకరాలు భూమి ఉండగా అందులో ఎకరన్నర భూమిని వేరే వాళ్లకు విక్రయించాడన్నారు. అయితే ఆ భూమి పక్కనే భూమి ఉన్న సినీ నిర్మాత మేడికొండ వెంకట మురళీకృష్ణ.. దళితుడైన పల్లె సంజీవయ్య భూమిని కాజేయాలని చూశాడన్నారు. ఈ క్రమంలోనే శనివారం రాత్రి సంజీవయ్యను అతని సోదరిని కుమారుడు క్రాంతి కండ్లల్లో కారం కొట్టి.. ఆ తర్వాత క్రాంతిని కిడ్నాప్ చేశారన్నారు. ఈ ఘటనకు ముఖ్య కారణమైన సినీ నిర్మాత మేడికొండ వెంకట మురళీకృష్ణ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి.. హత్యాయత్నం కిడ్నాప్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

మహనీయుల జయంతులు ఘనంగా నిర్వహిద్దాం



నవతెలంగాణ-కొండాపూర్

ఏప్రిల్ నెలలో ఉన్న మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహిద్దాం అని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ మాసంలో మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల జయంతులు ఉంటాయన్నారు. వారు పీడిత వర్గాల కోసం, కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయులని.. వారి జయంతులు ఘనంగా నిర్వహించు కుందామని పిలుపునిచ్చారు. అలాగే వారి పోరాట స్ఫూర్తితో కుల వివక్షత, అంటరానితనం పై ప్రతి ఘటన పోరాటాలు నిర్వహిద్దామ న్నారు. గ్రామాల్లో దళిత వాడలు అభివృద్ధికి నోచుకోవడం లేదని.. రోడ్లు మురికి కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. చాలా గ్రామాల్లో కమ్యూనిటీ హాల్స్ కూడా లేవన్నారు. దళితవాడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతీనెలా అన్ని గ్రామాల్లో అధికారులందరూ హాజరై పౌర హక్కుల దినం జరపాలన్నారు. అనంతరం కేవీపీఎస్ గ్రామ కమిటీనీ 13 మందితో ఏర్పాటు చేశారు. గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా కుమార్, సంపత్ అధ్యక్షులు సద్దాం హుస్సేన్, ఉపాధ్యక్షులు రమేష్, కృష్ణ సహాయ కార్యదర్శులు కార్తీక్,అన్వేష్ తదితర 13 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బాబురావు,కేవీపీఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రాంచందర్.నాయకులు ఎల్లేష్,కుమార్ సంపత్, శ్రీకాంత్, ప్రశాంత్, గోపాల్, ప్రేమ్ కుమార్, బుచ్చయ్య, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
సోమవారం | 24 మార్చి 2025 | www.navatelangana.com

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం



నవతెలంగాణ-పటాన్‌చెరు

నియోజకవర్గ పరిధిలోని ప్రజల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలంలోని ఐనోలు గ్రామానికి చెందిన రాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం. స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు మంజూరైన రెండు లక్షల 50 వేల ఎల్‌ఓసి అనుమతి పత్రాలను రాములు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గ్రామ మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్‌ఎంసీ మేయర్ కమిషనర్‌ని కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-రామచంద్రాపురం

హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని, కమిషనర్ ఇలంబర్తిని బల్దియా స్టాండింగ్ కమిటీ మెంబర్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. డివిజన్లో ఉన్న సీసీరోడ్, మీట్ మార్కెట్, రాయసముద్రం చెరువు సుందరీకరణ, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ కోసం నిధులు కేటాయించాలని వినతపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప మాట్లాడుతూ.. స్టాండింగ్ కమిటీ మెంబర్గా ఎన్నికైన తర్వాత మొదటిసారి జరిగిన బల్దియా సమావేశంలో రామచంద్రాపురం డివిజన్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు త్వరగా నిధులు కేటాయించాలని చర్చించినట్లు పేర్కొన్నారు. మేయర్, కమిషనర్ సానుకూలంగా స్పందించి అంచలంచెలుగా నిధులు కేటాయించి డివిజన్ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపినట్లు చెప్పారు. అనంతరం నూతన స్టాండింగ్ కమిటీ మెంబర్లను మేయర్, కమిషనర్ సన్మానించారు.

నేడు పటాన్‌చెరులో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ముస్లింలు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే రంజాన్ మాసం పరిష్కరించుకొని సోమవారం సాయంత్రం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గస్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గత 25ఏండ్లుగా ప్రతీయేటా ముస్లిం సహోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గంగా జమున తెహజీబ్ సంస్కృతికి పటాన్చెరు ప్రతీకగా నిలుస్తుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరులందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడికి ఎమ్మెల్యే సన్మానం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన గుండు లక్ష్మణ్‌ను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆయన స్వగృహంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గుండు లక్ష్మణ్ మొదటగా పిఆర్టియు సంఘంలో ఒక సభ్యునిగా చేరి అంచలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి రావడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరింత పెద్దస్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పీఆర్‌టీయూ సంఘం సభ్యులు, నియోజకవర్గ సంఘం సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు..

నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న నగేష్ షెట్కార్



నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్దా మండలంలోని దామర్‌గిద్దా గ్రామానికి చెందిన కుశలరావు కుమారుడి నిచ్చితార్థ వేడుక ఆదివారం జరిగింది. ఈ వేడుకకు మాజీ జిల్లా ప్రణాళిక సభ్యులు నాగేష్ షెట్కార్ హాజరై.. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు శ్రీకాంత్ పండరినాథ్, దత్తురెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ రఘునందన్‌రావు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు జన్మదిన వేడుకలను బీజేపీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు కొత్తకాపు జగన్‌రెడ్డి, నాయకులు రమేష్, సుధాకర్, భార్గవ్, బిక్షపతి, శ్రీనివాస్, రాజు, అశోక్ బృందం పాల్గొన్నారు.

జిన్నారంలో ఉపాధి హామీపై నేడు తనిఖీ

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై నేడు ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించనున్నట్టు సెక్రటరీ మాణిక్యం తెలిపారు. మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

యువతకు వరం రాజీవ్ యువ వికాసం



నవతెలంగాణ-జిన్నారం

రాజీవ్ యువ వికాస పథకం యువతకు ఓ వరం అని కాంగ్రెస్ పార్టీ జిన్నారం మండలాధ్యక్షులు కొడకంచి వడ్డే కృష్ణ అన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి మండలికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పనపై ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. యువత ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 5 లక్షల మందికి రూ.6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు అవుతుందని.. అందులో 60 నుంచి 80 శాతం వరకు రాయితీ లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జోగిపేట బృందావన్ కాలనీ అధ్యక్షులుగా శ్రీకాంత్



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట బృందావన్ కాలనీ 2025-27 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షులుగా అల్లే శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం రాత్రి కాలనీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నూతన పాలకవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బసవ సత్య ప్రకాష్, ఉపాధ్యక్షులుగా కోరబోయిన నాగరాజు, సయ్యు సాయి, రాజేందర్ రెడ్డి, కోశాధికారిగా రవీందర్, సహాయ కార్యదర్శులుగా పురం రాఘవేందర్, శేఖర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మాసగోని లక్ష్మణ్, గడ్డమీది సంతోష్, స్పోర్ట్స్ ఇన్చార్జిగా విబి. శ్రీనివాస్, కార్యాలయ ఇన్చార్జ్ దత్తు తోపాటు కార్యనిర్వాహక సభ్యులు, ముఖ్య సలహాదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


నల్లపోచమ్మ ఆలయానికి సందర్శకుల తాకిడి



నవతెలంగాణ-మనూర్

మండలంలోని బోరంచ గ్రామంలో గల నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం సందర్శకులు పోటెత్తారు. ప్రతీ ఆదివారం, గురువారం రోజున ఆలయానికి సందర్శకులు అధిక సంఖ్యలో వస్తుంటారు. మరోపక్క వచ్చే నెల నుంచి రెండు నెలల పాటు ఈ ఆలయ జాతర జరగనున్నది. ఈ నేపథ్యంలో భక్తుల సంఖ్య మరింత పెరగనున్నది. కర్నాటక, మహారాష్ట్ర, హైదరాబాద్ నుంచి అధిక సంఖ్యలో తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంఇ ఇబ్బందులు లేకుండా సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నారు. దైవదర్శనానికి వచ్చే వాహనాలకు పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు సమన్వయం చేస్తున్నారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-పుల్కల్

జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పల్లె సంజీవయ్య కుటుంబ సభ్యులపై దాడి చేసిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఉమ్మడి మెదక్ జిల్లా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు జైపాల్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిని నిర్మాత మెడికొండ వెంకట మురళి కృష్ణ గ్రామానికి చెందిన కొంతమంది రైతులపై దౌర్జన్యంగా దాడులు చేయిస్తూ భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. పల్లె సంజీవయ్య కొడుకు క్రాంతి, తమ్ముడు బాలయ్యపై మురళీకృష్ణ అనుచరులు కారంపోడి చల్లి మరణాయుదాలతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో వెంకట మురళీ కృష్ణపై అనేక కేసులు ఉన్నాయని.. గ్రామస్థులపై అనేక దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తన భూమి చుట్టుపక్కల ఉన్న భూములను తనకే విక్రయించాలని.. లేదంటే కబ్జా చేస్తానని బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో ఎస్సీ, ఎస్టీ సంఘాల అధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మతోన్మాద వ్యతిరేక పోరాటమే వీరులకిచ్చే నివాళి

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి కార్యక్రమాలు

- భగత్‌సింగ్ స్ఫూర్తితోపోరాటాల్లోకి రావాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్
- భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా భారీ ర్యాలీ



నవతెలంగాణ-సంగారెడ్డి

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయడమే మనం వీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజు అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా స్థానిక ఐబి నుంచి న్యూ బస్టాండ్ వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ..భగత్‌సింగ్ 94వ వర్ధంతి సభలు, సమావేశాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. విద్యా ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు వాటి బాధ్యత నుంచి తప్పుకొని మోసం చేస్తున్నాయన్నారు. 2014లో మోడీ అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ గాలిలో కలిసిపోయింద న్నారు. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నార న్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజలు మరింత పోరాటాలు చేయాలని.. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ లాంటి విప్లవ వీరుల త్యాగాలను గుర్తుపెట్టుకొని ముందుకు సాగాల న్నారు. సామ్రాజ్య వాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత దేశ ప్రజలకు భగత్‌సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజంతో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందన్నారు. భగత్‌సింగ్ అతని సహచరులు రాజగురు, సుఖదేవ్‌లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించారో.. ఆ విధంగానే నేడు కార్మికులు, ప్రజలు, విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉంద న్నారు. నేడు దేశంలో ఒకే జాతి.. ఒకే మతం, ఒకే భాష అంటూ ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బీజేపీ పాలన కొనసాగిస్తుంద న్నారు. అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం(ఎన్ ఈ పి - 2020) అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠం ఎక్కిస్తుంద న్నారు. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాల్లో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తున్నదనాన్రు. దేశంలో కోట్లాది మంది విద్యార్థులు యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుందన్నారు. బీజేపీ అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి లోకం యువకులు భగత్‌సింగ్ రాజగురు, సుఖదేవ్ ల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, సాయిలు, నర్సింలు, సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి, పార్టీ నాయకులు బాగారెడ్డి, బాలరాజ్, సురేష్, నర్సింలు, వీరేశం, రమేష్, ప్రసన్న, మహేష్, రాజు, మల్లేశం, సాయిలు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

షహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతిని టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవులు దేశ స్వాతంత్రం కోసం, పరాయి పాలన అంతం కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా వదిలేశారన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవడం కోసం, కాపాడుకోవడం కోసం ప్రతీ ఉపాధ్యాయుడు, విద్యార్థులు ప్రయత్నించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.సాయిలు, కోశాధికారి పి.శ్రీనివాసరావు, కార్యదర్శి ఆర్. సింహాచలం, నాయకులు సురేష్, కృష్ణ, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి శ్రీకాంత్, పాండు రంగం, కార్యవర్గ సభ్యులు సాయి వరాల తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ మాట్లాడుతూ.. భగత్‌సింగ్,రాజ్ గురు సుఖదేవ్ ల త్యాగాల స్ఫూర్తితో విద్యార్థి యువతరం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ నాయకులు అనిల్, నితిన్, పవన్, సిద్ధు. దినేష్ అఖిల్ సురేష్. నవీన్. రాములు, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మహబూబ్‌ఖాన్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాశీనాథ్ నాయకులు మహేష్ మోహన్, సోహెల్, నాగరాజు, రాజ్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంజీవ్‌నగర్ వద్ద గల భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నిజాంపురం రాంచందర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా భగత్ సింగ్ పేరు తో విశ్వవిద్యాలయలను ఏర్పాటుకు ప్రభుత్వాలను కృషి చేయాలని అన్నారు. భగత్‌సింగ్ ఆశయాలను సాధించాలంటే మతతత్వ పోకడలకు విప్లవ పోరాటాలు చేయాలన్నారు. భగత్ సింగ్ పోరాట పటిమతో నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, కిరణ్, వివేక్, రమేష్, డివైఎఫ్ఐ నాయకులు బాలరాజ్, సాయిలు, ధీరజ్, రంజిత్, వివేక్, తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బైకు ర్యాలీ ముగింపు సభ బీరంగూడ కమాన్ వద్ద జరిగింది. ఈ సందర్భంగా రామచంద్రాపురం జాతీయ రహదారి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య మాట్లాడుతూ.. భగత్ సింగ్ ఆశయాల కోసం యువత పోరాడాలని, ఆయన ఆశలను ముందుకు తీసుకుపోవాలన్నారు. అతిపిన్న వయసులోనే దేశం కోసం, దేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహోన్నతమైన వ్యక్తి భగత్ సింగ్ అని అన్నారు. మార్క్సిజం ద్వారానే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని భగత్‌సింగ్ నమ్మారన్నారు. మానవ విముక్తి సోషలిజంలోనే సాధ్యమైతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, పాండురంగారెడ్డి, నరసింహా రెడ్డి, శ్రీనివాస్, రామకృష్ణ, పెంటయ్య గఫార్, వీరస్వామి, శ్రీధర్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మాణిక్ మాట్లాడుతూ.. దేశ ప్రజల విముక్తి కోసం.. సమసమాజ నిర్మాణం కోసం, మతోన్మాదానికి, కులవివక్షతకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమమించడమే భగత్‌సింగ్‌కు ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి రమేష్, నర్సింలు, సంతోష్, మైపాల్, గణపతి, కాన్షిరం, రఘు, గౌతమ్, విజయ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట పట్టణంలో భగత్‌సింగ్ చిత్రపటాలతో స్థానిక ఆఫీస్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి.. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మాణిక్ మాట్లాడుతూ.. భగత్‌సింగ్ చిన్నప్పటి నుంచి లౌకిక భావాలతో విస్తృతమైన ప్రజాపోరాటాల ద్వారా బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. దోపిడీ పీడనకు వ్యతిరేకంగా ప్రజలందరినీ ఐక్య విస్తృత ప్రజా ఉద్యమాల ద్వారా స్వాతంత్రోద్యమ కాంక్షను పెంచారన్నారు.భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజల పక్షాన చివరిదాకా నిలిచి సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్, సిపిఎం నాయకులు నర్సింలు, రాజు, భూషణం, ఖయ్యూం, దశరథ్, హాజీ, సంజయ్, అంజయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కంది : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు మాట్లాడుతూ.. భారత స్వాతంత్రోద్యమంలో యువతరాన్ని ఉర్రూతలూగించి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన గొప్ప విప్లవ వీరులు భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్‌గురులు అని అన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు నర్సిములు, సుజాత, షబానా, మమత, మంజుల, సునంద, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానికంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఏరియా బి.రాంచందర్ మాట్లాడుతూ.. నేడు ప్రభుత్వాలు అవలంబిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆశయాలను జాతీయ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు సీపీఐ(ఎం) ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్.మహిపాల్,సలీమొద్దీన్,రాజేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

చౌటకూర్ : శివ్వంపేట గ్రామంలోని సీబీఎల్ పరిశ్రమలో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.బాగారెడ్డి హాజరై.. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్న రావు, నాయకులు నాగభూషణం, మల్లారెడ్డి,విష్ణువర్ధన్ గౌడ్, చంద్రయ్య, బి విట్టల్, లక్ష్మారెడ్డి, జలీల్, వెంకటేష్, ఎం విఠల్, కాంట్రాక్ట్ లేబర్ జనరల్ సెక్రెటరీ కే సురేష్, కార్మికులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట పట్టణంలోని సిద్ధాపూర్ కాలనీలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుక్‌దేవ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ యువత కోసం జీవించిన వీరుడు అని కొనియాడారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, మహేష్, చిన్న, రాజు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : సీపీఐ(ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా స్థానిక తహసీల్దార్ ఆఫీస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే. రాజయ్య మాట్లాడుతూ.. భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్‌లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారన్నారు. అలాగే మండలంలోని తెర్పోల్, మునిదేవునిపల్లి, గంగారం, మాందాపూర్ గ్రామాల్లో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ లకు నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బాబురావు,ఆసిఫ్ అలీ,శాఖ కార్యదర్శిలు ప్రవీణ్, సంజీవులు, ఎల్లేష్, సుధాకర్, సుదర్శన్, బాబా తదితరులు పాల్గొన్నారు.

























మహాధర్నాను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-కొండాపూర్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రేపు(మంగళవారం) హైదరాబాద్‌లో తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ కొండాపూర్ మండల కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పంచాయతీ వర్కర్లకు గత నాలుగు నెలలుగా వేతనాలు బకాయిలు ఉన్నాయన్నారు. ఇలా అయితే కార్మికుల కుటుంబ పోషణ గడిచేదెలా అని ప్రశ్నించారు. పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని.. పర్మినెంట్ చేయాలన్నారు. ఈఎస్ ఐ, పీఎఫ్, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టంకలిగించే మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. జనాభా ప్రాతిపదికన కాకుండా అవసర ప్రాతిపదికగా పంచాయతీ కార్మికులను నియమించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేని యెడల ఈనెల 25న హైదరాబాద్‌లో తలపెట్టిన మహాధర్నాకు వేలాదిమంది కార్మికులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండలాధ్యక్ష కార్యదర్శులు సంజీవులు, వెంకయ్య, నాయకులు కిషన్, రాజు, కవిత, పుల్లయ్య సత్యమ్మ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మాంసం విక్రయ దుకాణాలపై దాడులు



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట మటన్ మార్కెట్‌లో మృత్యువాత పడిన జీవాలను వధిస్తున్నారన్న సమాచారం మేరకు మునిసిపల్ కమిషనర్ ఆదేశాలతో అధికారులు ఆదివారం ఉదయం దాడులు నిర్వహించారు. అక్కడ ఉన్న మాంసాన్ని పరిశీలించారు. చిన్న వయస్సులో ఉన్న జీవాలను వధిస్తున్నారని గుర్తించి మాంసాన్ని సీజ్ చేశారు. దుకాణదారులకు చిన్న వాటిని లేదా అనారోగ్యంతో వున్నవాటిని వధించి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు దారుల నుంచి ఏవైనా ఫిర్యాదులు చేస్తే విక్రయదారులపై చర్య తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమములో ఆర్ఐ నారాయణ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వినయ్ జూనియర్, అసిస్టెంట్ ఖాయమోద్దిన్ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-జహీరాబాద్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో జహీరాబాద్ మండలం ఖాసీంపూర్‌లో ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం చేశారు. బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ హాజరై మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించడం హర్షనీయమన్నారు. ముప్పై ఏండ్లుగా ఉద్యమాన్ని నడిపినా అలిసిపోని నాయకుడు అని కొనియాడారు. మందకృష్ణ మాదిగ అడుగు జాడల్లో.. ఆయన చెప్పిన మాటను శాసనంగా భావించి నిర్విరామంగా పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల కార్యకర్తలందరికీ అభినందనలు తెలిపారు. దండోరా ఉద్యమం ఒక చారిత్రాత్మక విజయాన్ని సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల అధ్యక్షులు టింకు మాదిగ, సుకుమార్ మాదిగ జహీరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి, పవన్, పక్షిరాజు, లాజర్, శ్రీనివాస్, రవి, దిలీప్, విజయమ్మ, నాగమ్మ, శకుంతలమ్మ, లలితమ్మ ,చంద్రమ్మ రామప్ప, శ్రీకాంత్, నాగరాజ్, నర్సింలు అనిల్, చంటి,రాజు,శ్రీనివాస్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ పనుల కోసం పరిశీలన



నవతెలంగాణ-జిన్నారం

స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్‌లో భాగంగా మాదారం గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ కోసం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాదారం కలాలి రాజు గౌడ్ ఆదివారం ప్రత్యేకంగా పరిశీలించారు. స్థానిక సత్యనారాయణ సింగ్ ఇంటి నుంచి రాజేందర్ సింగ్ ఇంటి వరకు, నాగని ఎల్లయ్య ఇంటి నుంచి కాలువ వరకు, గౌండ్ల లక్ష్మి ఇంటి నుంచి దప్పు భాస్కర్ ఇంటి వరకు, హనుమాన్ టెంపల్ నుంచి మచబోయిన సత్యం ఇంటి వరకు, చాకలి లక్ష్మన్ ఇంటి నుంచి గుడి రాజేందర్ సింగ్ ఇంటి వరకు, కుమ్మరి అంజయ్య ఇంటి నుంచి మాచబోయిన సత్యం ఇంటి వరకు, చాకలి గణేష్ ఇంటి నుంచి మచబోయినా వెంకటేష్ ఇంటి వెన క వరకు వివిధ వాడల్లో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ కోసం పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీ సీతారాం, రాజేందర్, పి.సీతారాం, బజరంగ్, లింగం, రామకృష్ణ కుమార్, నరసింహ, వెంకటేష్. గణేష్, శ్రీనివాస్, కృష్ణ తదితరుల పాల్గొన్నారు.

రూ.14 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవం



నవతెలంగాణ -వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో రూ.14 లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణ పనులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నరసపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన చాకలి నరసింహులుకురూ.2.50, రామంతపూర్ తాండాకు చెందిన జూలు నాయక్‌కు రూ.25 వేల విలువగల ఎల్‌వోసి పత్రాలును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. గ్రామంలో ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. కాగా సీసీరోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. నాణ్యతగా పది కాలాలపాటు ఉండేలా చూడాలన్నారు. నాణ్యత లోపం ఉంటే.. సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కృష్ణారెడ్డి శ్రీకాంత్, నాగిరెడ్డి, నర్సింలు, నాగరాజు, సిద్ధ రాములు గౌడ్, గోపి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల అరెస్టు



నవతెలంగాణ-నిజాంపేట

కమిషనర్ కార్యాల యం ముట్టడి ఉన్నందున ముందస్తుగా ఆశ వర్క ర్లను స్థానిక పోలీసులు ఆది వారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఆశాలు కోరుతున్నది గొంతెమ్మ కోరికలు కావని ఉద్యోగ భద్రత ఇన్సూరెన్సులు పర్మినెంట్ చేయాలని జీతాలు పెంచాలని కోరుతున్నందుకే అరెస్టులు చేయడం సరికాదన్నారు. నిజాంపేట పోలీసులు ఆశా వర్కర్లను రాత్రి 9 గంటల వరకు పోలీస్ స్టేషన్ల పెట్టుకొని వారి సొంత పూచికత్తుపై విడిచి పెట్టడం జరిగింది. ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పోలీసులు అతి ఉత్సాహం చూపుతున్నారని ఆశా వర్కర్లు పేర్కొన్నారు. పోలీసుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని 9 గంటల రాత్రి వరకు ఆశ వర్కర్లను పోలీస్ స్టేషన్లో పెట్టుకోవడం ఏ రాజ్యాంగంలో రాసిందో తెలుపాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఇప్పటికైనా ఆశాలపై కనికరం చూపి వారి డిమాండ్లను నెరవేర్చాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో బండారి లక్ష్మి, కొమ్మాట బాలమణి, బండారి అనిత, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

34వ రోజుకు రిలే నిరాహార దీక్ష

- దీక్షలో కూర్చున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారానగర్ గ్రామ సమీపంలో గల అటవీ ప్రాంతంలో నిర్మిస్తున్న డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా నర్సాపూర్ పట్టణంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 34 రోజుకు చేరాయి. సమ్మెలో భాగంగా ఆదివారం నర్సాపూర్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీనివాస్ గుప్తా, జ్ఞానేశ్వర్, ఓంకార్, నవీన్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, నాగరాజు, సంతోష్ గుప్తా తదితరులు ఉన్నారు.

ఛలో ఇంద్రపార్క్ ధర్నాని విజయవంతం చేయండి



నవతెలంగాణ-మనోహరాబాద్

ఈనెల 25న జరిగే ఛలో ఇంద్రపార్క్ ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆర్టిజన్ కార్మికులు హాజరై విజయవంతం చేయాలని టీవీ ఎసి జాక్ జిల్లా చైర్మెన్ బిఎస్ స్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు ఎవరు కూడా భయపడాల్సిన పనిలేదన్నారు. పోలీసుల అరెస్టు చేస్తారని, లేకపోతే జీతాలు కట్ చేస్తారని భయపడొద్దన్నారు. రాష్ట్ర జేసి నాయకత్వం గానీ, జిల్లా జేఏసీ నాయకత్వం గానీ, కార్మికుల పక్షాన ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. హక్కుల కోసం జరిగే ఉద్యమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గవర్నమెంట్ గాని, మేనేజ్మెంట్ గాని న్యాయం చేయాలని కోరారు. లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రమాదవశాత్తు నీట మునిగి బాలుడు మృతి



నవతెలంగాణ-పాపన్నపేట

ఈతకు వెళ్లి పన్నెండు ఏండ్ల బాలుడు నీట మునిగి మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని మల్లంపేటలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లంపేట గ్రామానికి చెందిన కురుమ దుర్గయ్య(12) శనివారం సాయంత్రం స్థానికంగా ఉన్న రెడ్ల చెరువులోకి ఈత కోసం వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగిమృతి చెందాడు. ఆదివారం ఉదయం అతని మృతదేహం నీటిపై తేలడంతో.. స్థానికులు మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కాగా ఏఎస్సై సంగన్న ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-మనోహరాబాద్

స్నేహితుడి పుట్టినరోజు వేడుకలకు వెళ్లి వస్తానని చెప్పిన యువకుడు అదృశ్యమైన ఘటన మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో జరిగింది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా బహదూర్‌పల్లి గ్రామానికి చెందిన కంకిపాటి సుబ్బారావు కుటుంబం మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో నివాసముంటున్నది. సుబ్బారావు పృథ్వీరాజ్ (28) ఈనెల 20న తన స్నేహితుని పుట్టినరోజు వేడుకల కోసమని ఇంట్లో చెప్పి రాత్రి 11:45 గంటల ప్రాంతంలో బయటికి వెళ్లాడు. తిరిగి అతడు ఇంటికి రాలేదు. దాంతో కుటుంబ సభ్యులు పృథ్వీరాజ్‌కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. కాగా పృథ్వీరాజ్ ఇంట్లో నుండి వెళ్లేటప్పుడు బ్లూ కలర్ షర్ట్, క్రీమ్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడని.. అతడు ఆరు అడుగుల ఎత్తు కలిగి ఉంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ సుభాష్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-పాపన్నపేట

బోర్ మోటార్ స్టార్టర్‌కు మర్మమతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై రైతు మృతి చెందాడు. ఈ ఘటన మండల కేంద్రమైన పాపన్నపేటలో ఆదివారం జరిగింది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బట్టి బాలయ్య(57) కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. అయితే పొలం వద్ద బోరు మోటారు పని చేయకపోవడంతో స్టార్టర్ వద్ద రిపేర్ చేస్తుండగా.. ప్రమావశాత్తు విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య కిష్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

వైభవంగా ప్రారంభమైన పోచమ్మ తల్లి జాతర



నవతెలంగాణ-నర్సాపూర్

హత్నూర మండల పరిధిలోని శేరఖాన్‌పల్లి గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో వెలసిన పలుగు మీది పోచమ్మ తల్లి ఆలయం జాతర ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ జాతరలో భాగంగా మొదటి రోజు గణపతి పూజ, అమ్మవారికి పూజలు, శ్రీ ఎల్లమ్మ దేవి కళ్యాణం నిర్వహించినట్టు ఆలయ చైర్మెన్ మల్ల గౌడ్, కార్యనిర్వాక అధికారి ఎం దేవనాథం తెలిపారు. నేడు అగ్నిగుం డాలు, బోనాల ఊరేగింపు.. మంగళవారం బండ్ల ఊరేగింపు ఉంటుందన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పటేల్ దశరథ, కే లక్ష్మణ్ గౌడ్, కే స్వామి, జి శంకరయ్య కే స్వరూప, ఎం శ్రీకాంత్ తదితరులున్నారు.

అంతిమయాత్రలో పాల్గొన్న జెడ్పీటీసీ

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు చల్మేటి నరేందర్ తల్లి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మెదక్ నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి, మాజీ జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ ఆదివారం నరేందర్ తల్లి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు. నరేందర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పప్పుల సిద్ధిరాంరెడ్డి, మహేందర్, నాగరాజ్, ప్రసాద్, సామల మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ ఆకస్మిక తనిఖీతోనైనా..

- రామాయంపేట బస్టాండ్ దశ మారేనా..?
- జిల్లా కేంద్రం నుంచి సైకిళ్లపై వచ్చిన కలెక్టర్ దంపతులు
- బస్టాండ్ పరిసర ప్రాంతాల పరిశీలన
- సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్న కలెక్టర్





నవతెలంగాణ-రామాయంపేట

'ఆర్టీసీ బస్సుపై ఆధారపడి ప్రయాణాలు సాగిస్తున్న రామాయంపేట పరిసర ప్రాంత ప్రయాణికుల సమస్యలు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో తీరనున్నాయా వేచి చూడాలి. 'రామాయంపేట నుంచి హైదరాబాద్ వెళ్లడానికి ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులకు ఇప్పటికైనా ముగింపు లభించనుందా..? తరచుగా బస్టాండ్‌లో కమ్ముకుంటున్న చీకట్లు తొలగనున్నాయా..? మహిళలు, పురుషుల మరుగుదొడ్ల సమస్యతో పాటు, రామాయంపేట బస్టాండ్ లోని సమస్యలన్నీ తీరనున్నాయా..?' అంటూ రామాయంపేట్ బస్టాండ్ పరిస్థితిపై నవతెలంగాణ దినపత్రికలో ప్రత్యేక కథనాలు ప్రచురించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో కలెక్టర్ రాహుల్ రాజ్ ఆయన సతీమణితో కలిసి జిల్లా కేంద్రం నుంచి ఆదివారం ఉదయం ఇరువురు చెరో సైకిల్ పై 22 కిలోమీటర్లు ప్రయాణం చేసి, రామాయంపేట బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రయాణికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కలెక్టర్ రాహుల్ రాజ్

రామాయంపేట బస్టాండ్‌లోని సమస్యలు నవతెలంగాణ విలేకరి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సుమారుగా 30 ఏళ్ల క్రితం నిర్మించిన మహిళల మరుగుదొడ్లు, అలాగే పురుషులకు ప్రత్యేక మూత్రశాలలో లేక అవస్థలు పడుతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తరచుగా బస్టాండ్‌లో లైట్లు వెలగక చీకట్లు కమ్ముకుంటున్న విషయం, బస్టాండ్ పరిసర ప్రాంతాలు చెట్లు నాటే విషయంతో పాటు ప్రధానంగా హైదరాబాద్ ప్రయాణానికి బస్సుల సమస్య తీవ్రంగా ఉన్న విషయాన్ని కలెక్టర్ తెలిపారు. దానికి కలెక్టర్ వెంటనే స్పందించి.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రామాయపేట బస్టాండ్ లోని సమస్యలపై డిపో మేనేజర్ సురేఖతో చర్చించారు.

ఉచిత బస్సు ప్రయాణం పై ఆరా..

జిల్లా కేంద్రం నుంచి రామాయంపేటకు సైకిళ్లపై వచ్చిన జిల్లా కలెక్టర్ దంపతులు, తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సులో టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా బస్సులో మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం పై మహిళలతో ముచ్చటించారు. ఉచిత బస్సు ప్రయాణం పథకంపై మహిళలు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో ఆర్టీసీ బస్టాండ్లను ఆధునికరించి, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం సురేఖ, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న హరీశ్‌రావు



నవతెలంగాణ-శివ్వంపేట

బీఆర్ఎస్ శివ్వంపేట మండలాధ్యక్షులు రాజా రమణగౌడ్, వాణి దంపతులు 25 వసంతాల వివాహ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రమణ గౌడ్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. పూల బొకే అందజేసి, పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పెళ్లిరోజు వేడుకలు వందేండ్లు జరుపుకోవాలని దీవెనలు అందించారు. సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఎంపీపీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జిల్లా పరిషత్ మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు పబ్బ మహేష్ గుప్త,మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీలు స్వరూప నరేందర్ రెడ్డి, వావిలాల నర్సిములు,జిల్లా గ్రంథాలయ చైర్మెన్ సుహాసిని రెడ్డి మాజీ చైర్మన్ చంద్రాగౌడ్,ఆత్మకమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ పాల్గొని రమణ గౌడ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, పత్రాల శ్రీనివాస్ గౌడ్, భీమనపల్లి మురళీ, కొత్తపేట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల మధ్యనే ట్రాన్స్‌ఫార్మర్లు

- భయాందోళనలో ప్రజలు



నవతెలంగాణ-నర్సాపూర్: నర్సాపూర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ వెళ్లే రోడ్డు ఎస్బిఐ బ్యాంకు సమీపంలో ఇండ్ల మధ్యనే ట్రాన్స్ఫార్మర్లు ఉండడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్ల నుంచి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని జంకుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఫీజులు పోయినప్పుడు దాని నుంచి వచ్చే పెద్ద శబ్దం వల్ల ఏమి జరిగిందోనని స్థానికులు భయపడుతున్నారు. అదేవిధంగా తూప్రాన్ వెళ్లే రోడ్‌లో మాధవి నర్సింగ్ హోమ్ పక్కన ఇండ్ల మధ్యలో ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో అక్కడి ప్రజలు సైతం భయపడుతున్నారు. ఈ ట్రాన్స్ఫార్మర్లను ఇండ్లు లేని దగ్గర ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆయా కాలనీవాసులు కోరుతున్నారు..

ఎండిపోతున్న పంటలకు నష్టపరిహారం ప్రకటించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ



నవతెలంగాణ-మెదక్‌టౌన్

జిల్లాలో ఎండుతున్న వరి పంటలకు, అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అంచనా వేసి ప్రకటించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ డిమాండ్ చేశారు. మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ కార్యాలయంలో ఆదివారం సమావేశమై.. జిల్లాలో ప్రజలు ఎదురకొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండుతున్న ఎండలతో బోర్లు సరిగా పోయక పంటలు ఎండుతుంటే, అకాల వర్షం కారణంగా వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంటలను అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలకు చిన్న చిన్న రోడ్లు ఉండడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. రోడ్లు ఇరుకుగా ఉండటంతో బస్సులు కూడా రావట్లేదని.. దాంతో విద్యార్థులు, చదువుకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అనేక గ్రామాల్లో కంకర తేలి ప్రయాణాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి వెంటనే రోడ్లకు నిధులు కేటాయించి, డబుల్ రోడ్డు నిర్మించాలన్నారు. రాజీవ్ యువజన వికాస్ పథకానికి దరఖాస్తుల కోసం తక్కువ సమయం కేటాయించారని.. దాంతో అనేక మంది లబ్దిదారులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. కులం, ఆదాయం సర్టిఫికెట్లు కచ్చితంగా కావాలంటే అనేక మీ సేవ కేంద్రాల్లో కుప్పలు కుప్పలుగా దరఖాస్తులు ఉన్నాయని గుర్తుచేశారు. కాబట్టి దరఖాస్తు సమయాన్ని పొడిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ. మల్లేశం, మహేందర్ రెడ్డి, బాలమణి, కె. మల్లేశం, నాయకులు కడారి నాగరాజు, సంతోష్, అజయ్, గౌరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ 94వ వర్ధంతి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ



నవతెలంగాణ-మెదక్‌టౌన్

స్వతంత్రం కోసం అతి చిన్న వయసులోనే పోరాడి ఉరి కంబాన్ని ముద్దాడిన విప్లవ కెరటాలు కామ్రేడ్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతి కార్యక్రమాన్ని సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. మెదక్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద పార్టీ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత స్వతంత్ర సమర యోధులు, దేశ స్వతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి.. చిన్న వయసులోనే ఉరికొయ్యలను ముద్దాడిన మహనీయులు కామ్రేడ్ భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు అని అన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని, విప్లవ వర్ధిల్లాలి, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ అందరిని రాజకీయ, ఆర్థిక, సామాజిక అసమానతలు లేని దేశం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మతాల, కులాల మధ్య చిచ్చు పెడుతూ పాలన సాగిస్తున్నదన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. దానికి వ్యతిరేకంగా నేటి యువత జాతీయ ఉద్యమ పూర్తితో పోరాటాలు, విప్లవోద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. అందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం, సమానత్వం కోసం సమ సమాజం కోసంకామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో యువత మరో పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోరెంకల మల్లేశం, మహేందర్ రెడ్డి, బాలమణి, నాయకులు నాగరాజు, సంతోష్, గౌరి, అజయ్, సత్యం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మండలాధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు స్వామి అధ్యక్షతన మండల కేంద్రంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులకు మెదక్ జిల్లాలో మూడు నెలల నుంచి 9 నెలల వరకు వేతనాలు బకాయి పడ్డాయన్నారు. వేతనాల కోసం ధర్నాలు చేస్తే తప్పా గ్రాంట్ ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. పంచాయతీ కార్మికులకు వేతనాలను జనవరి నుంచి ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేస్తామని స్వయంగా సీఎం ప్రకటించినా.. నేటికీ అమలు కాకపోవడం దారుణమన్నారు. తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలన్నారు.మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేస్తూ అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవాలన్నారు. గత 40 ఏండ్లుగా పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని.. ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. కార్మికుల డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టారని.. కార్మికులంతా కలిసి జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి, రాములు, అంజయ్య, అర్జున్, శంకరయ్య, సత్యనారాయణ, లక్ష్మణ్, శోభ, మైసమ్మ, ముత్యాలమ్మ లక్ష్మి, సులోచన, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ రఘునందన్‌రావు జన్మదిన వేడుకలు







నవతెలంగాణ-నర్సాపూర్

మెదక్ ఎంపీ రఘునందన్‌రావు జన్మదినం సందర్భంగా నర్సాపూర్‌కు చెందిన బీజేపీ నాయకులు ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించి.. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు గోడ రాజేందర్, సంఘసాని సురేష్, నాయకులు అంజి గౌడ్, రమేష్ యాదవ్, నాగేష్ గౌడ్, చంద్రం తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు జన్మదినం సందర్భంగా మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ హైదరాబాదులోని ఆయన నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించారు. అనం తరం పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్ గౌడ్, బాల్రాజ్, రాజు, కృష్ణ, ఉదయ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

మెదక్ ఎంపీ రఘునందన్‌రావు జన్మదిన జన్మదిన వేడుకలను పార్టీ రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్ళకల్ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎంపీ రఘునందన్ రావు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారన్నారు. పేదల సంక్షేమే ధ్యేయంగా పనిచేస్తున్న రఘునందన్ రావు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు వర్గంటి మురళి, ముప్పిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ సాదు సత్య నారాయణ, కళ్ళకల్ నాయకులు కొత్తూరు మహేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





నవతెలంగాణ-కౌడిపల్లి

ఐదేళ్లు కాదు. పదేళ్లు కాదు. దగ్గర దగ్గర

మండలంలోని వెల్మకన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987-88బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రాంగణంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. నాలుగు దశాబ్దాల కిందట కలిసి చదువుకున్న వారంతా.. సుమారు 50 ఏండ్ల తర్వాత ఒక్కదగ్గరికి చేరి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు శ్రీధర్, శ్రీహరి, సుకుమార్, రమేష్, తుక్యా నాయక్, బాల్ సింగ్, విష్ణు కాంత్, బద్రి, రఫియొద్దీన్, వెంకటేష్, పద్మారావు, బాలయ్య మల్లేశం, నాగమణి, శైలజ, ఇందిర, శ్రీమతి, యశోద, భూలక్ష్మి పాల్గొన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు కే.రాములు, శర్మ లక్ష్మయ్య, పోచయ్య, నరేష్, కాశీనాథ్, సామేల్‌కు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. పాఠశాల ప్రాంగణంలోని సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఉపాధ్యాయులకు శాలువా, పువ్వుల దండలతో సత్కరించి మెమెంటో బాహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నవీన్, మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ విద్యా కమిటీ చైర్మెన్ వెంకటేష్, మాజీ వార్డు మెంబర్ అశోక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని కొంతాన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొంతాన్ పల్లి జెడ్పీ స్కూల్ 2007-08 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఒకేచోట చేరి సందడి చేశారు. ఒకరికొకరి యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి మధురస్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు. పాఠశాలలో విద్యనందించిన పూర్వ ఉపాధ్యాయులు శ్రీనివాస్, కిష్టయ్య, రవీందర్ చారి, అనురాధ, బాబితా, శ్రీవాణిలను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించి, ఆశీర్వాదాలు అందుకున్నారు. అనంతరం విందు భోజనాలు చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఎల్కంటి వినోద్ కుమార్, ప్రశాంత్, మహేష్, సాయిబాబ, గణేష్, రాజశేఖర్, మౌనిక, సుజాత, స్వామి, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-కౌడిపల్లి

మండలంలోని మహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీనివాస్ 108లో కొన్నేండ్లపాటు పైలట్‌గా విధులు నిర్వహించారు. కాగా శనివారం రోజున అతడు గుండెపోటుతో మృతి చెందాడు. దాంతో కౌడిపల్లి ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు తమ స్నేహితుడికి అండగా నిలిచారు. వారందరూ కలిసి రూ.20వేల ఆర్థిక సాయాన్ని స్నేహితుడు శ్రీనివాస్ కుటుంబానికి ఆదివారం అందజేశారు.

నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ఇటీవలే మరణించిన ముంద్రాతి రామమ్మ, దాసరి మొగులయ్య కుటుంబాలకు జిల్లా ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి తప్పకుండా సాయం అందజేస్తానన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా బాధిత కుటుంబాలను ఆర్థిక సాయం చేస్తున్న ఆయనకు పిల్లుట్ల గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివ కుమార్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు బబ్బురి వెంకటేష్ యాదవ్, జనుముల గణేష్, పెద్దపులి శంకర్, చింత మధు, ఈరన్ లచ్చయ్య డాక్టర్ సంద్ర సుదర్శన్, బోను విఠల్,దాసరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని చెంది గ్రామంలో ఇటీవలే మరణించిన బానూరి చంద్రాగౌడ్ కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త రూ.5 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు. మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన పిల్లి పెద్ద గోనయ్య పది రోజుల క్రితం మరణించగా.. సామాజిక సేవా దాత, చిట్కుల్ మాజీ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అతని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ జనుముల నెల్లూరు మాట్లాడుతూ.. ఆపదలో బాధిత కుటుంబాలను నీలం మధు ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్ర మంలో చెంది మాజీ సర్పంచ్ బానూరి నారగౌడ్, వెంక టరెడ్డి, బలవంతరెడ్డి, సతీష్, భూపాల్ రెడ్డి, పిల్లుట్ల ఆలయ కమిటీ చైర్మన్ శివకుమార్, గణేష్, శంకర్, మధు పాల్గొన్నారు.

నవతెలంగాణ

4

సిద్దిపేట

సోమవారం | 24 మార్చి 2025 | www.navatelangana.com

కాలం కరువు కాదు..కాంగ్రెస్ తెచ్చిన కరువు



- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా చేతికి వచ్చిన పంట వడగండ్ల వానతో పూర్తిగా నష్టం జరిగిందని ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు నష్టం అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆదివారం నారాయణరావుపేట మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో రాత్రి కురిసిన వర్షం కారణంగా నష్టపోయిన వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుందని రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. గత ప్రభుత్వంలో వాన కాలం, యాసంగి రైతుబంధు రూ.15 వేలు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. పంటల భీమా ఉండి ఉంటే రైతులకు ఇంత నష్టం ఉండేది కాదు రైతులకు మూడు పంటల బీమా రాలేదు. ఎండల వల్ల పంటలు ఎండడం లేదు కాంగ్రెస్ అసమర్ధ పాలన వల్ల నీళ్లలేక పంటలు ఎండిపోతున్నాయి. వడగండ్ల వాన వల్ల నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతులకు ఆర్థిక సాయం చేసి అదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకునేలా ప్రభుత్వానికి నివేదిస్తాం

- జిల్లా వ్యవసాయ అధికారి రాధిక

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



అకాల వర్షాలకు, ఈదురు గాలుల దాటికి పంట నష్టపోయిన రైతులను ఆదుకునేలా ప్రభుత్వానికి ప్రాథమిక నివేదికను పంపిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక అన్నారు. ఆదివారం సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎన్సాన్ పల్లిలో నిమ్మ శ్రీనివాస్ రెడ్డికి చెందిన మొక్కజొన్న పంటను ఏవో శ్రీనాథ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రాథమిక అంచనా మేరకు ఒక్క ఎన్సాన్ పల్లిలోనే సుమారు 20 ఎకరాల్లో మొక్కజొన్న పంట నేలకొరిగినట్టు పేర్కొన్నారు. అకాల వర్షాలకు జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదించి పంట నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ రైతులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్ధిపేట



వేసవి కాలంలో ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నా రు. కోటిలింగాల దేవాలయ సమీపంలో కౌన్సిలర్ సాయన్న గారి సుందర్ తన తండ్రి సాయన్న గారి బొందయ్య జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా హరీశ్‌రావు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, నాయకులు మేర సత్తయ్య, లిఖిత్, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాతోనే పల్లె, పట్టణాలు అభివృద్ధి

- మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి

నవతెలంగాణ-చేర్యాల



పల్లె, పట్టణాలు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డితోనే అభివృద్ధి చెందుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ చేర్యాల మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి తెలిపారు. పట్టణ కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంటి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా సీసీ రోడ్ల నిర్మాణానికి అధిక నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పట్ల నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ తమ నీలిమ ఆసుపత్రిలో నియోజకవర్గానికి చెందిన ప్రజలకు ఉచిత వైద్య సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.

90 ఎకరాల వరి, 20 ఎకరాలు మొక్కజొన్న నష్టం

- మండల వ్యవసాయ అధికారి మరుపాక నరేష్

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



రాత్రి కురిసిన వడగళ్ల వర్షం కారణంగా నష్టపోయిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నరేష్ తెలిపారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక సీతారాంపల్లి అంకంపేట మాచాపూర్ రాఘవపూర్ వివిధ గ్రామాల వరి, మొక్కజొన్న పంటలను వ్యవసాయ విస్తరణ అధికారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో 90 ఎకరాల వరి, 20 ఎకరాల మొక్కజొన్న నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశామన్నారు. నష్టపోయిన పంటలను ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు.

మట్టి స్నానం ఆరోగ్యకరం



నవతెలంగాణ-సిద్దిపట

వ్యాసమహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓపెన్ ఆడిటోరియంలో మట్టి స్నాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసమహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా మట్టి స్నానం నిర్వహించా మని, వేసవికాలంలో ఇలా మట్టి స్నానం చేయడం వల్ల శరీరంలోని అనేక రుగ్మతలను దూరం చేస్తుందని, చర్మవ్యాధులు, కీళ్ల నొప్పులు, అధిక బరువు, డయాబెటిస్, రక్తపోటు మొదలగు సమస్యలను తగ్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెళ్లి అంజయ్య, యోగ శిక్షకులు తోట సతీష్, చిప్ప ప్రభాక ర్, ఐత అంజయ్య, స్వామి, రాజమల్లు, రాజ్ కుమార్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

నూతన బ్యాంకు భవనం పనుల పరిశీలన



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కేడీసీసీ బ్యాంకు నిర్మాణ పనులను ఆదివారం పీఏసీఎస్ చైర్మెన్ తన్నీరు శరత్ రావు పరిశీలించారు. ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకువచ్చేల త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని గుత్తేదారుకు శరత్‌రావు సూచించారు. పీఏసీఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో నిరుపేదలకు ఆసరా

- పీఏసీఎస్ చైర్మెన్ అన్నరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-దౌల్తాబాద్



నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఆసరాగా ఉంటుందని పీఏసీఎస్ చైర్మెన్ అన్నరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఇందుప్రియాల్ గ్రామంలో చెందిన లబ్దిదారులు తుప్పతి రాజయ్య రూ.48 వేలు, దొడ్డి స్వామి రూ.13,500 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వేంపల్లి శ్రీనివాస్, తాజా మాజీ ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం, నాయకులు సూరంపల్లి కుమార్ పాల్గొన్నారు.

బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

మండలం పరిధిలోని రాఘవపూర్ మధిర గ్రామమైన ఇంద్ర గూడెంలో జరిగిన బిరప్ప ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆయనకు గ్రామ ప్రజలు డప్పు బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీరప్ప ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆ దేవుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజల బాధలు తొలగిపోయి సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురుమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నవతెలంగాణ-సిద్ధిపేట

స్థానిక సంస్థల్లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లింగంపల్లి యాదగిరి, జక్కుల వెంకట్‌లు అన్నారు. ఆ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గ సమీక్ష సమావేశం నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ అధ్యక్షతన ఆదివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కటికల ఓం ప్రకాష్ తో కలిసి వారు మాట్లాడుతూ.. బీఎస్పీ పార్టీని గ్రామ గ్రామాన బలపరుస్తూ, రానున్న స్థానిక సంస్థలు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి లలో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏర్ల మల్లేశం, ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



భగత్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి









నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భగత్ సింగ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ ఉన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని అనబేరి నగర్ ఆర్టీసీ డిపో బ్యాక్ కాలనీ లో భగత్ సింగ్ 94 వర్ధంతిని నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ జీవిత చరిత్రను నేటి విద్యార్థులు, యువత అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. వాస్తవ చరిత్రను పఠనం చేయకపోతే, గోబెల్స్ ప్రచారం చేసే వారు చెప్పే చరిత్రే వాస్తవం అని నమ్మే నీచ పరిస్థితులు నేడు సమాజంలో చూస్తున్నామన్నారు. అందుకే దేశం కోసం నిస్వార్థంగా పోరాడిన భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బిచ్చల శ్రీనివాస్, ఏఐ వైఎఫ్ నాయకులు సంగ రాజు యాదవ్,ఎం డీ ఆలీ బాయ్, సుంక రాజు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్ధిపేట

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేటలోని భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. భరతమాత ముద్దుబిడ్డలు అందరూ మతాలకతీతంగా ఐక్యతతో ఉద్యమిస్తేనే బానిస సంకెళ్ళను తెంచుకోగలమని, భవిష్యత్తు సమతా భారతాన్ని నిర్మించ గలమన్న సూత్రాన్ని జీవితాంతం ఆచరించిన పోరాట యోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల అమరత్వ దినం నేడని, వారికి ఘనంగా నివాళులర్పిస్తున్నామన్నారు. మనదేశంలో దోపిడీ సమాజం ఉన్నంతవరకు, సమ సమాజము నిర్మాణం అయ్యేవరకు, అసమానతలు కొనసాగినంత వరకు ఉద్యమాలు కొనసా గుతూ ఉంటాయని, ఉద్యమాలకు భగత్ సింగ్ స్ఫూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్. విజయేందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ జి. జానకి రాములు, జిల్లా నాయకులు పొన్నమల్ల రాములు, గోపాల్ రెడ్డి, శివాజీ, చంద్రశేఖర్, రామ్ కిషన్, శివరాజం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-సిద్దిపేట

భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా వివిధ ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంలో 25న సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో జరిగే తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి మెదక్ జిల్లా మహా సభల కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీపీఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ జి, సత్తయ్య డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి. చంద్రభాను, టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగిటి నరసింహులు, సీఎల్‌సీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె శ్రీనివాస్, డీటీఎఫ్ మల్లయ్య, నర్సింలు, పీడీఎం జిల్లా కన్వీనర్ కె దుర్గారాములు, ఉపాధ్యాయులు నర్సింలు, భాస్కర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

నేటి యువత దేశ మహనీయులు, అమరవీరులు భగత్ సింగ్‌ను స్పూర్తిగా తీసుకుని భగత్ సింగ్ భావాజాలన్ని అందిపుచ్చుకోవాలని సీపీఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు బట్టు దయానంద్ రెడ్డి పేర్కొన్నారు. స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దయానంద్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఉరికోయ్యాలను ముద్దాడిన సర్దార్ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భగత్ సింగ్ భావజాలాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రస్తుతం దేశంలో మతోన్మాద శక్తులు పెరిగిపోతున్నారని, వారి వల్ల దేశానికి ప్రమాదం పొంచి ఉందని వివరించారు. బడుగు బలహీన వర్గాలకు పేదలకు న్యాయం జరగాలంటే విప్లవం, సామ్యవాదం, లౌకికవాదం, సోషలిజంతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయుడు బాల్ రెడ్డి సేవలను గుర్తించి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య, సిపిఐ నాయకులు బిక్షపతి, రాజేశం, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేశ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. పలువురు ఏఐవైఎఫ్ నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ-చేర్యాల

భగత్ సింగ్ నేటి తరానికి ఆదర్శమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. భగత్ సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకుని సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని అంగడి బజారులో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ మండే అగ్ని గోళం జ్వలించే నిప్పుకణికలా రెపరెపలాడే విప్లవ పతాక భగత్ సింగ్ అని ఆయన పేరు వింటేనే ప్రతీ భారతీయుడి రోమాలు నిక్కబొడుచేలా 23 ఏళ్ల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడిన గొప్ప వీరుడన్నారు. దేశం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకుని పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఈరి భూమయ్య, బండారి సిద్దయ్య, గూడెపు సుదర్శన్, పల్లెల లచ్చయ్య, ఎండీ. అజీమ్, జస్వంత్, సిద్దు, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య
- పజా సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి

నవతెలంగాణ-గజ్వేల్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు అమరజీవి భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిత్రహింసలకు గురిచేసిన లొంగిపోకుండా దేశ స్వతంత్ర కోసం 23 ఏళ్ల వయసులోనే ఉరి కంభం ఎక్కారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమెరికాతో కలిసిపోయి దేశ ప్రయోజనాలు తాకట్టు పెట్టడం జరుగుతుందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భారతదేశాన్ని ప్రజా సమస్యలు పక్కకు జరిపి ప్రజల మధ్య చీలిక తీసుకొస్తుందని విమర్శించారు. భారత ప్రజలందరి పైన పన్నుల భారం విధించడం జరిగిందని, వేతనాలు పెంచడం లేదని, కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తుందని విమర్శించారు. విద్యారంగంలో నూతన విద్యా విధానం తీసుకుని వచ్చి పేద విద్యార్థులను చదువుకు దూరం చేయడంతో పాటు, అశాస్త్రీ భావజాలను పెంపొందించడం జరుగుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా నాయకులు రంగారెడ్డి, కృష్ణమూర్తి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ప్రవీణ్, సీఐ టీయూ నాయకులు రాజు, స్వామి, నర్సింలు, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

వెన్నెల సాహితీ సంగమం ఆధ్వర్యంలో "ఉగాది కవిసమ్మేళనం"



నవతెలంగాణ-సిద్ధిపేట: సంఘర్షణ లోంచి పెల్లుబికిన భావావేశాన్ని అక్షర రూపంలో వ్యక్తపరుస్తే,అది కవిత్వమవుతుందని ప్రముఖ సాహిత్య విమర్శకులు కస్తూరి మురళీకృష్ణ తెలిపారు. వెన్నెల సాహితీ సంగమం సిద్దిపేట ఆధ్వర్యంలో ఆదివారం శివానుభవ మండపంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహిం చారు. వంగరనరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమా వేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యం సామాజిక మాధ్యమాల ద్వారా ప్రపంచం నలుమూలలా విస్తరించి, విశ్వవేదికపై ఆవిష్కరించబడటం సంతోషకర పరిణామమని తెలిపారు. చిక్కనైన కవిత్వాన్ని రాస్తూ తెలు గుసాహిత్యం సగర్వంగా తలెత్తుకుని నిలబడేలా చేయాల్సిన భాద్యత ఈతరం కవులపై వుందని సూచించారు. విశిష్ఠ అతిథిగా హాజరైన తెరవే రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి మాట్లాడతూ కవిత్వాన్ని సామాజిక భాద్యతగా స్వీకరించి, కవులు నిరంతరం ప్రజాపక్షం వహించి రచనలు చేయాలని, పీడితుల గొంతుక అవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన కవిసమ్మేళనంలో డెబ్బై మంది కవులు కవితాగానం చేశారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులకు సొప్పదండి విద్యాసాగర్, సౌజన్యంతో సురవరం ప్రతాపరెడ్డి స్మారక సాహిత్య పురస్కారాలు అందజేశారు. పర్కపెల్లి యాదగిరి, మహమూద్ పాషా, మోరమోహన్, త్రివిక్రమ్ శర్మ మహిపాల్, మహెందర్, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు రెండు పతకాలు



నవతెలంగాణ-సిద్ధిపేట: గరిడియం ఇంటర్ నేషనల్ పాఠశాల కొల్లూరులో జరుగుతున్న రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో జిల్లాకు రెండు పతకాలు వచ్చాయని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల వెంకటస్వామి గౌడ్ తెలిపారు. ఆదివారం అయన మాట్లాడుతూ.. కొండపాక సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ చెందిన నగేష్ అండర్-20 బాలుర విభాగంలో జావలిన్ త్రో బంగారు పతాకం, జెడ్‌పీహెచ్ఎస్ పోతరెడ్డి పేట పాఠశాలకు చెందిన నికిత అండర్ -16 బాలికల జావలియన్ త్రోలో వెండి పతాకం సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, వెంకటేశ్వర్లు గౌడ్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు క్రీడాకారులను అభినందించారు.

రాజగోపాల్ పేట గ్రామంలో ఈత వనం దగ్ధం

- గుర్తుతెలియని వ్యక్తుల వల్ల సుమారుగా 300 ఈత చెట్లు దగ్ధం



నవతెలంగాణ-నంగునూరు: మండలంలో రాజగోపాల్ పేట గ్రామంలోని గౌడ సొసైటీకి సంబంధించిన ఐదు ఎకరాల్లో ఈత వనంలో సుమారుగా 300 చెట్లు అగ్నికి పూర్తిగా మంటల్లో కాలిపో యాయి. గుర్తుతెలియని వ్యక్తుల చర్యలకు ఈత వనం పూర్తిగా దగ్ధం కావడంతో వృత్తిని నమ్ముకున్న గీత కార్మికు లకు జీవనోపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా 20 కుటుంబాలు నమ్ముకున్న గీతా కార్మిక వృత్తిని ఉపాధి కోల్పోవడంతో తీవ్ర ఆవేదన గురవుతున్నా రు. ఈ సంఘటన పట్ల అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకొని ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం గీత కార్మికులను ఆదుకో వాలని కోరారు. గత ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు బోరు మోటారు మంజూరు చేశారని తెలిపారు. పెంచిన ఈత వనంలోని చెట్లు గీత కార్మికులకు చేతికందే లోపే ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధా కరమని గౌడ సంఘం మాజీ అధ్యక్షులు రంగు శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌తో పాటు అధికారులు, జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ అధికా రులు పరిశీలించి గీత కార్మికులకు న్యాయం చేకూర్చాలని కోరారు.

'రాజీవ్ యువ వికాసం'లో పేద రెడ్డి యువకులకు అవకాశం కల్పించాలి

- తిమ్మాయిపల్లి రెడ్డి సంఘం సభ్యులు



నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల యువకులకు మాత్రమే అవకాశం కల్పించడం కాకుండా ఈ పథకంలో నిరుపేద రెడ్డి సామాజిక వర్గానికి చెందిన యువకులకు కూడా అవకాశం కల్పించాలని తిమ్మాయిపల్లి రెడ్డి సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రెడ్డి సామాజిక వర్గంలో ఎంతోమంది నిరుపేద కుటుంబాల యువకులు ఉన్నారన్నారు. వారికీ ఉపాధి లేక వలస వెళ్లి బతుకుతున్న వారు ఎంతోమంది ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం ఈ విషయం దృష్టిలో ఉంచుకొని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ప్రాతిపాదికన కాకుండా రేషన్ కార్డ్ పథకం కార్డు కలిగిన ప్రతి ఒక్క యువకునికి రాజీవ్ వికాసం పథకంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని రెడ్డి సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రెడ్డి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, రెడ్డి సామాజిక వర్గ యువకులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్‌తోఫాతో పాటు ఇఫ్తార్ విందు ఇచ్చింది కేసీఆరే..

- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్ధిపేట



రంజాన్ పండుగకు ప్రభుత్వపరంగా రంజాన్ తోఫాతో పాటు ఇఫ్తార్ విందు ఇచ్చింది కేసీఆర్ అని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా, ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతు.. ప్రభుత్వపరంగా ఇఫ్తార్ ఏర్పాటు చేసింది కేసీఆరే అని అన్నారు. సిద్ధిపేటలో మొదలైన ఇఫ్తార్ విందు నేడు దేశవ్యాప్తంగా కొనసాగుతుందని, హైదరాబాద్ తర్వాత తొలి హజ్ హౌస్ సిద్ధిపేటలోనే ఉందని అన్నారు. పేదల కోసమే ప్రభుత్వాలు పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల కోసం రూ. 3300 కోట్లు కేటాయించి రూ.1000 కోట్ల లోపే ఖర్చు చేశారన్నారు. మదన్మోహన్, కేసీఆర్ నాటి నుండి నేటి వరకు సిద్ధిపేటలో గంగ జమున తహజీబ్ నడుస్తుందని అన్నారు. ఇఫ్తార్ విందులను అధికారికంగా నిర్వహించని కాంగ్రెస్ ప్రభుత్వం, కేసీఆర్ ప్రవేశపెట్టిన టీమరిస్ పాఠశాలలను ఇంటిగ్రేటెడ్‌లో కలపడానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేశామని, సిద్ధిపేట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సుమారు 700 పై నిరుపేద ముస్లింలకు చోటు కల్పించామని, ఇమామ్, మొజోన్లకు ప్రభుత్వపరంగా జీతభత్యాలు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని తెలిపారు. సిద్ధిపేట అభివృద్ధి నా లక్ష్యం అని, హిందూ ముస్లింలు నాకు రెండు కండ్ల లాంటివారని అన్నా రు. సిద్ధిపేటలోనే ఆఖరి సఫర్ వాహనం కూడా ప్రారంభిం చుకున్నమని, నేడు ఈ వాహనం దేశవ్యాప్తంగా అమలు అవుతుందని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, మత పెద్దలకు ఖర్జూరాలు తినిపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసిన హరీశ్‌రావు

- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్

నవతెలంగాణ-సిద్ధిపేట



సిద్ధిపేట నియోజకవర్గ అభివృద్ధిని ఎమ్మెల్యే హరీశ్‌రావు గాలికొదిలేసి, కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తూ కాలమెల్లదీస్తున్నాడని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో హరీశ్‌రావుకు సిద్ధిపేట నియోజక వర్గంలో కేవలం కమిషన్లు వచ్చే పనులు మాత్రమే చేసి, అభివృద్ధి పట్టించుకోలేదని, ఇప్పుడు పూర్తి స్థాయిలో సిద్ధిపేట నియోజకవర్గాన్ని గాలికొదిలేసి రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. కేవలం కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, కాంగ్రెస్ పార్టీపై కానీ సీఎం రేవంత్ రెడ్డిపై అవాక్కులు చెవాక్కులు పేలిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులూ, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులూ కోరిమి రాజు, మందపల్లి సంపత్, కల్లూరి నర్సయ్య నరేష్, మధు పాల్గొన్నారు.

అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్ధిపేట



పట్టణంలో కొలువైయున్న శ్రీ పెద్దమ్మ అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం, ఆదేవిధంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి 49వ వార్షికోత్సవాల సందర్భంగా అమ్మవార్లను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు దర్శించుకున్నారు. అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. అన్నింట శుభం చేకూరాలని, ప్రజలందరు సుభిక్షంగా ఉండాలన్నారు. శ్రీ పెద్దమ్మ ఆలయాన్ని గత ప్రభుత్వంలో రూ.32 లక్షలు మంజూరు చేసుకుని, ఆలయాన్ని అభివృద్ధి చేసుకున్నామన్నారు. రాష్ట్రం లోనే ఆదర్శ గౌడ కన్వేషన్ హాల్‌ను రూ.5కోట్లతో అద్భుతంగా నిర్మించుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, ముదిరాజ్, గౌడ సంఘం ప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

- టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నవతెలంగాణ-నంగునూరు



గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. ఆదివారం మండలంలోని కోనాయిపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కోనాయిపల్లికి రూ.10 లక్షలు, వెంకటాపూర్ గ్రామానికి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. చేస్తున్న రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పెట శంకర్, కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం మాజీ చైర్మెన్, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ దువ్వల మల్లయ్య, గూడెపు శ్రీనివాస్ రెడ్డి, సందె బోయిన తిరుపతి, పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 24 మార్చి 2025 | www.navatelangana.com

పంట నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి

-సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్



వడగండ్ల వర్షం వల్ల నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం నవతెలంగాణతో వారు మాట్లాడుతూ.. సిద్దిపేట రూరల్ మండలం మాచాపూర్ అంకంపేట్ సీతారాంపల్లి గ్రామాల్లో వడగండ్ల వాన వల్ల చేతికొచ్చిన పంట అతివృష్టి వల్ల రైతుకు కన్నీటిని గోసను తీసుకురావడం జరిగింది. అలాగే సకాలంలో నీళ్ళ అందక రైతు రాత్రి పగలు తేడా లేకుండా వరుస నీటి తడితో తమ పంటను రక్షించుకోవడం జరిగింది. వారం రోజులు అయితే కళ్ళంలోకి రావలసిన వడ్లు పంట చేన్లోనే రాలిపోవడం వల్ల రైతాంగ కుటుంబానికి తీవ్ర నష్టమన్నారు. అలాగే నేడు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో సమగ్ర సర్వే చేపించి రైతులకు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందజేయాలని డిమాండ్ చేశారు. నష్ట పర్యాయం కూడా వెంటనే రైతుల ఖాతాలో వేయాలి రైతులు ఈ సంవత్సరం అనేక ఇబ్బందులు పడి తమన్న పంటను రక్షించుకోవడం జరిగింది. పెట్టుబడి కూడా వర్షాల వల్ల ఏ ఒక్క రైతుకు కూడా రాని పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలన్నారు.

అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- బీఆర్ఎస్వీ మండలాధ్యక్షులు అంగడి జలంధర్

నవతెలంగాణ-దౌల్తాబాద్



శుక్రవారం కురిసిన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందజేసి రైతులను ఆదకోవాలని బీఆర్ఎస్వీ దౌల్తాబాద్ మండలాధ్యక్షులు అంగడి జలంధర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దౌల్తాబాద్ మండలంలో మొక్కజొన్న, వరి, పొద్దుతిరుగుడు మొదలగు పంటలు తీవ్ర స్థాయిలో నష్టపోవడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోవడం జరిగిందని నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రకృతి వైపరితం వల్ల కలిగిన నష్టానికైనా నష్టపరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలన్నారు.

అక్రమంగా డంపు చేసిన ఇసుక పట్టివేత

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని తంగళ్ళపల్లి గ్రామ మోయతుమ్మెదవాగు సమీపంలో అక్రమంగా డంపు చేసిన 60 టన్నుల ఇసుకను ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నమ్మదగిన సమాచారం మేరకు తంగళ్ళపల్లి గ్రామ శివారులో డంపు చేసిన ఇసుకను పట్టుకున్నట్లు తెలిపారు. ఇసుక డంపును స్వాధీనం చేసుకొని తహసీల్దార్‌కు అప్పగించినట్లు తెలిపారు. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్సై అభిలాష్ అన్నారు.

మంత్రిని కలిసిన అక్కన్నపేట కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-అక్కన్నపేట



బీసీ రిజర్వేషన్ బిల్లు చరిత్రాత్మకమైనదని ఓయూ జేఏసీ వైస్ చైర్మెన్ కాంగ్రెస్ నాయకులు గంపల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ 42శాతం తీర్మానం చేసినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, చిగురుమామిడి మాజీ జెడ్పీటీసీ గీకుడు రవీందర్, అంతకపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాశబోయిన రవీందర్, అక్కన్నపేట బీసీ సెల్ అధ్యక్షుడు చింతల బాలరాజు, ఇతర సీనియర్ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

26న జరిగే జాతీయ సెమినార్‌కు ఏర్పాట్లు

నవతెలంగాణ-సిద్ధిపేట

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 26, 27న అట్టడుగు వర్గాల సమానత్వము సంలిత సమాజం అనే అంశంపై జాతీయ సెమినార్ జరగనున్నదని సెమినార్ కన్వీనర్ డాక్టర్ ఎం శ్రద్ధానందం తెలిపారు. ఆదివారం అయన మాట్లాడుతూ.. ఈ ప్రతిష్టాత్మక సెమినార్ కు ముఖ్య అతిథులుగా ఉన్నత విద్య మండలి వైస్ చైర్మెన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, బీసీ కమిషన్ మెంబర్ ఆర్ బాలలక్ష్మి, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ అండ్ రీసెర్చ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ జ్యోతిరాణి, తదితరులు హాజరవుతారని తెలిపారు.

వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోండి

-మహిళా రైతులు మాత్రమే అర్హులు

-మండల వ్యవసాయ అధికారి బి.గీత

నవతెలంగాణ-నంగునూరు

వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్ఎంఏఎం పథకం కింద 50 శాతం రాయితీపై అందించే వ్యవసాయ పనిముట్ల కోసం మహిళా రైతులు(భూమి మహిళల పేరు మీద పట్టా ఉండాలి) దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.గీత తెలిపారు. ట్రాక్టర్ సంబంధిత పనిముట్ల కోసం ట్రాక్టర్ కల్గిన రైతులు(ట్రాక్టర్ ఆర్సీ మహిళ పేరు మీద కానీ భర్త పేరు మీద కానీ ఉండాలి) మాత్రమే అర్హులని తెలిపారు. బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటోవేటర్లు, మౌల్డ్ బోర్డ్ నాగళ్ళు, కల్టీవేటర్లు, కేజ్ వీళ్ళు, డిస్క్ హారో, సీడ్ కమ్ ఫర్టి డ్రిల్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ పరికరాలను క్లస్టర్‌కు ఒక యూనిట్ చొప్పున మంజూరు చేస్తారని తెలిపారు. పరికరాలు కావలసిన మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగల మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుదాం

నవతెలంగాణ-గజ్వేల్



హీరో రాంచరణ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం టీం రాంచరణ్ సభ్యులు గజ్వేల్ నాగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తధాన శిభిరం రాష్ట్రపతి అవార్డు గ్రహిత యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేశబోయిన నర్సింహులుచే ప్రారంభించారు. రక్తదానం చేద్దాం నిండు ప్రాణాలను కాపాడుదాం అని పిలుపునిచ్చారు. ఇక్కడ సేకరించిన రక్తాన్ని ప్రభుత్వం హాస్పిటల్ గజ్వేల్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట్ గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. శాంతి సందర్శించారు సింగర్ లక్ష్మణ్ గౌడ్, దండు మహిపాల్, మైసని మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

గుండె ఆపరేషన్ కోసం ఎల్ఓసీని అందజేసిన హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోతులు ఆడే నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్-లతల కూతురుకు గుండె సమస్య రాగ, గుండె ఆపరేషన్ చేయాలనీ వైద్యులు సూచించగా, రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించి చెక్కును మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అందించారు. పసి హృదయనికి హరీశ్‌రావు ఆర్థిక భరోసా నీచ్చాడని కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు గౌరవ వేతనాలు మంజూరి చేయాలి

-టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్

నవతెలంగాణ-మిరుదొడ్డి



పారిశుద్ధ కార్మికులకు గౌరవ వేతనం మంజూరి చేయాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024- 25 విద్యా సంవత్సరానికి జూన్ నెల నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. విద్యా సంవత్సరం పూర్తి అవుతున్న, మిగిలిన మాసములకు సంబంధించిన గౌరవ వేతనాలను ఇప్పటివరకు మంజూరు చేయకపోవడం శోచనీయం అన్నారు. వేతనాలు రాక పారిశుద్ధ్య కార్మికులు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. పాఠశాలలో అత్యంత ముఖ్యమైన పనులను నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే వేతనాలు మంజూరు చేయాలని టీపీటీఎఫ్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండలంలోని హనుమ తండా మాజీ సర్పంచ్ జాటోతు రేణుక, భర్త బీఆర్ఎస్ మండల నాయకుడు జాటోత్ కాల్ రామ్, అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరడంతో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆదివారం ఆసుపత్రికి వెళ్లి అతన్ని పరామర్శించి ఆరోగ్య వైద్యులను కుటుంబ సభ్యులను వివరాలడిగి తెలుసుకున్నారు. అతని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అతని వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మంద యాదగిరి, తదితరులున్నారు.

ఆన్లైన్ బెట్టింగ్స్‌కి బానిసలై ప్రాణాలు కోల్పోతున్నారు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్ధిపేట

ఆన్లైన్ బెట్టింగ్స్‌కి బానిసలై ఎంతోమంది యువత ప్రాణాలు కోల్పోతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ నిషేదించాలని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఫెక్సీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలోనే కేసీఆర్ రాష్ట్రంలో ఆన్లైన్ బెట్టింగ్స్‌ను నిషేధించారని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఎంతోమంది యువత, విద్యార్థులు, ఉద్యోగస్తులు బెట్టింగ్ యాప్స్ బారినపడి చివరికి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆన్లైన్ బెట్టింగ్స్‌కి యువత దూరంగా ఉండాలని పిలుపునిస్తున్నానని, విలువైన జీవితాలను బలి చేసుకోకండి అని సూచించారు. జీవితంలో పైకి వచ్చేందుకు బాగా కష్టపడండి, బాగా చదవండి స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవండని అన్నారు. బెట్టింగ్ యాప్స్ వల్ల కుటుంబాల పరువు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ నిర్వహించే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, పీడీ యాక్టులు పెట్టి అరెస్టు చేయాలని, యువతను వారి నుండి కాపాడాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

తోర్నాల స్వగత్ కమాన్‌తో పూర్వ వైభవం

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

తోర్నాల స్వగత్ కమాన్‌తో గ్రామానికి పూర్వ వైభవం వస్తుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామంలో ఉన్న అమర వీరుల స్థూపం గ్రామ స్వాగత కమాన్‌కు హరీశ్‌రావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు.. మెదక్ సిద్దిపేట ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తోర్నాల గ్రామ చౌరస్తాలో ఉన్న అమర వీరుల స్థూపం పోతున్న క్రమం రోడ్డు పక్కన కొత్తగా అమర వీరుల స్థూపం నిర్మాణం చేస్తున్నట్లు గ్రామానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. అదేవిదంగా గ్రామానికి ఒక కమాన్ కావాలని గ్రామ ప్రజల కోరిక మేరకు అద్భుతం స్వాగత తోరణం నిర్మాణం చేస్తునట్లు చెప్పారు. ఈ రెండు నిర్మాణాలతో గ్రామానికి కొత్త కళ రాబోతుందని నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూడా మాజీ చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి యాదయ్య, మాజీ సర్పంచ్ దేవయ్య,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వంద ఏండ్ల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ సీపీఐ

-సీపీఐ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం

-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

నవతెలంగాణ-కొమురవేల్లి



వంద ఏండ్ల సుదీర్ఘమైన పోరాట చరిత్ర కలిగిన గొప్ప పార్టీ సీపీఐ మాత్రమేనని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ తెలిపారు. ఈనెల 25న చేర్యాల మండల కేంద్రంలో జరిగే సీపీఐ వార్షికోత్సవ సభ సందర్భంగా ఆదివారం అయినా పూర్, రాంసాగర్, కొమురవెల్లి గ్రామాల్లో సీపీఐ నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 ఏండ్లు గడిచిందని సీపీఐ జాతీయ సమితి పిలుపుమేరకు 2025 సంవత్సరం మొత్తం పార్టీ శత వార్షికోత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈనెల 25న చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా నుంచి అంగడి బజార్ షాదిఖాన ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ సిద్దిపేట, జనగామ జిల్లా కార్యదర్శులు మంద పవన్, మాజీ ఎమ్మెల్యే సి. హెచ్ రాజారెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిపిఐ కొమురవెల్లి మండల కార్యదర్శి కుడిక్యాల బాల్ మోహన్, సహాయ కార్యదర్శి బూరుగు సత్తయ్య, మల్లం అంజయ్య, జయాల యాదయ్య, ఎల్లయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం హాయంలో పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, పంట మొత్తం కొనుగోలు చేసినట్లు తెలిపారు. చిన్నకోడూరు మండల కేంద్రంలోని మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 6 క్వింటల్లా కందులు కొనుగోలు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. రైతులు పండించిన పూర్తి స్థాయిలో కందులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా జొన్నలు పండుతున్నట్లు తెలిపారు. జొన్నలు, కందులు, మక్కలు, సన్నవర్ పూర్తిస్థాయిలో రైతులు పండించిన దాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల మొండి వైఖరి వీడాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు ఏ మొఖం పెట్టుకొని గ్రామాల్లో తిరుగుతారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు తప్ప, ఎక్కడ అభివృద్ధి కనిపించడం లేదని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవచూపి ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైనట్లు ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని పంటలు పుష్కలంగా పండుతున్నాయి అంటే అది కేసీఆర్ పుణ్యం, కాలేశ్వరం పుణ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి ఆసుపత్రి సేవలు ఎంతో గొప్పవి

- సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ డీసీపీ శ్వేత

నవతెలంగాణ-కొండపాక



చిన్నారుల గుండెకు చిత్రం పడితే వారికి జీవనాధారంగా సత్య సాయి సంజీవని సెంటర్ ఫర్ చైల్డ్ హర్ట్ కేర్ రీసర్చ్ సెంటర్ అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ డీసీపీ ఐపీఎస్ శ్వేత అన్నారు. కొండపాకలోని సత్యసాయి సంజీవని ఆసుపత్రిలో ఈనెల 13 నుంచి 22 వరకు మూడో సెషన్లో 23 చిన్నారుల గుండె ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా ఆదివారం గిఫ్ట్ ఆఫ్ లైఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్వేత గుండె ఆపరేషన్ చేయించుకున్న పిల్లల తల్లితండ్రులతో మాట్లాడి వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎక్కడో మారుమూల ఉన్న ప్రాంత అభాగ్యులకు సైతం సత్యసాయి సేవలు అందడం అదృష్టం అన్నారు. తమ పిల్లల గుండెకు చిత్రం పడిందని తెలవగానే విలవిలలాడిన తల్లిదండ్రులకు చిన్నారుల గుండె ఆపరేషన్లు విజయవంతం కావడంతో వారి కళ్ళలో కనబడుతున్న ఆనందం చెప్పరానిదని పేర్కొన్నారు.

భగవత్ సంకల్పం

కొండపాక లో సత్యసాయి సంజీవని సెంటర్ ఫర్ చైల్డ్ చైల్డ్ హార్ట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పడడం ఆ భగవత్ సంకల్పమేనని ఆసుపత్రి చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. నవంబర్ చివరి వారంలో ఆపరేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని మొదటి సెషన్ లో 28, రెండవ సెషన్ లో 32, మార్చి నెలలో 10 రోజుల్లో 23 ఆపరేషన్లు మొత్తం 83 విజయవంతంగా నిర్వహించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి ప్రతినిధి జగన్నాథ శర్మ, సత్య సాయి బాలికల కళాశాల ప్రతినిధి పూర్ణిమ, వైద్యులు ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

కోర మీసాల మల్లన్నకు భక్తుల శరణు

- చివరి వారానికి భారీగా భక్తులు
- పట్నాలు వేసి బోనాల నివేదన



నవతెలంగాణ-కొమురవెల్లి

శరణు శరణు మల్లన్న కరుణించు మల్లన్న కోరిన కోర్కెలు తీర్చే కోరమీసాల కొమురెల్లి మల్లన్న మమ్మేలు మల్లన్న అంటూ ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. పదో వారం సందర్భంగా సుమారు 40 వేల మంది దర్శించుకున్నట్టు ఆలయ వర్గాలు తెలిపాయి. ఆలయ పరిసరాలన్నీ జనసంద్రంతో నిండి కళకళలాడాయి వేకువ జాము నుంచే పోటెత్తిన భక్తులు మొదట తలనీలలు సమర్పించి ధర్మగుండంలో స్నానాలు చేసి భక్తులు ఆ దేవదేవునికి బోనం నివేదించి పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు కానుకలను హుండీలను సమర్పించగా. కోరుకున్న భక్తులు గంగరేగు చెట్టుకు ముడుపులు కట్టారు. భక్తులు బస చేసిన ప్రాంతాల్లో, గంగరేగు చెట్టు వద్ద, ఆలయ ముఖ మండపంలో పట్నాలు వేసి, చీర సారెలు ఒడిబియ్యం సమర్పించేందుకు శీఘ్ర, అతి శీఘ్ర, ధర్మ దర్శనాల ద్వారా వెళ్లి స్వామిని దర్శించారు. స్వామి వారి దర్శనానికి సుమారు 4 గంటల సమయం పట్టింది. అనంతరం విజయచల గుట్టపై ఉన్న ఎల్లమ్మ తల్లికి ఒడిబియ్యం పోసి బెల్లం పాయసం, కల్లుసాక పోసి బోనాలు నివేదించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్ సిబ్బంది ఏర్పాట్లను పరిశీలించగా చేర్యాల సిఐ ఎల్ శ్రీను కొమురవెల్లి ఎస్ఐ రాజు భారీ బందోబస్తు నిర్వహించారు.

చేర్యాల కవులకు ఘన సన్మానం, ప్రశంసా పత్రాలు

నవతెలంగాణ-చేర్యాల



జిల్లా కేంద్రంలోని శివానుభవ మండపంలో ఆదివారం చొప్పదండి విద్యాసాగర్ సౌజన్యముతో వెన్నెల సాహితీ సంగమం వారు విశ్వా వసునామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన కవులు ఎలికట్టె ఐలయ్య, ఇమ్మడి రాంరెడ్డి పాల్గొని కవితా గానం వినిపించగా ఇరువురు వెన్నెల సాహితీ సంఘం అధ్యక్షులు వంగర నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి పెర్కపల్లి యాదగిరి, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి, ఈ సంచిక పత్రిక ఎడిటర్ కస్తూరి మురళీకృష్ణ, మహమ్మద్ పాషా చేతుల మీదుగా ప్రశంసా పత్రం, షీల్డ్ అందుకున్నారు. వీరిని చేర్యాల రచయితల సంఘం అధ్యక్షులు మంగళగిరి రామచంద్రమూర్తి, ఉపాధ్యక్షులు తిరుమల రామకృష్ణ, గుల్లపల్లి తిరుమల కాంతి కృష్ణ, తదితరులు అభినందించారు.

25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి

నవతెలంగాణ-మిరుదొడ్డి



ఈనెల 25న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జిల్లాలోని వీవోఏలు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీవోఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఎన్నికల ముందు వీఓఏలకు కనీస వేతనం రూ.20వేలు ఇస్తానని చెప్పిన ప్రభుత్వం నేడు మాట మార్చిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న వీవోఏలకు కనీస వేతనం ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. నిత్యవసర ధరలకు అనుగుణంగా కనీస వేతనం వివోఏలకు రూ. 25వేలు ఇస్తూ వారికి ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా ఆన్లైన్ పనుల ను తగ్గించి గ్రేడింగ్ విధానాన్ని తొలగించాలన్నారు. గ్రేడింగ్ విధానాన్ని తొలగించి వేతనం వారి నెలసరి వేతనాన్ని వ్యక్తిగత ఖాతాలో వేయాలని అన్నారు.

నర్సారెడ్డి పాదయాత్రకు అపూర్వ స్పందన

నవతెలంగాణ-గజ్వేల్



డీసీసీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ తూముకుంట నర్సారెడ్డి, ఆయన కూతురు అంక్షారెడ్డి చేపట్టిన పాదయాత్ర ప్రజల నుండి అ పూర్వ స్పందన వస్తుంది. రాజీవ్ రహదారి మీదుగా పాదయాత్ర కొనసాగుతున్న నేపథ్యంలో గజ్వేల్ నియోజకవర్గంలోని 9 మండలాల నుండి పార్టీ కార్యకర్తలు అభిమానులు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలుపుతున్నారు. అంతేకాకుండా గ్రామ గ్రామాన పార్టీ సానుభూతిపరులు సైతం నర్సారెడ్డికి సంఘీభావంగా నిలబడి తిలకం దిద్దుతున్నారు. పార్టీ సీనియర్ నాయకులు భూమిరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, పార్టీ నాయకులు నక్క రాములు గౌడ్, కొండపాక మండలం నాయకులు శ్రీనివాస్ రెడ్డితో పాటు ఆయా మండలాల మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు మాజీ సర్పంచులు పాదయాత్రలో పాల్గొంటున్నారు.

నేడు రాజ్ భవన్‌కు..

పాదయాత్ర సోమవారం రాజ్ భవన్ చేరి గవర్నర్ కలిసి వినతిపత్రం అందించనున్నారు. మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ను బర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, ఉమ్మడి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావుతదితరులు రానున్నట్లు తెలుస్తుంది.

నూతన పంచాంగం ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్‌లో వాసవి మాత చలివేంద్రం నిర్వాహకుల ఆధ్వర్యంలో పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి హాజరై నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ మురళీకృష్ణ ఆలయంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఆధ్యాత్మిక శోభ అలుముకుందని, ప్రతి మనిషి జీవితంలో పంచాంగం విషయాలు ఎంతో అవసరం అని వాటి ద్వారానే ఇది నక్షత్రాలు మంచి రోజులు చూడడం జరుగుతుందన్నారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్సీ రాజమౌళి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ మారుతి. బీజేపీ నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి, నంగునూరు సత్యనారాయణ, సిద్ధి బిక్షపతి, ఆదిమూలం నారాయణ, ఉప్పల వెంకటేశం, మెట్ రాములు, ఏఎంసీ డైరెక్టర్లు సిద్దిపేట శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, గోలి సంతోష్, మర్యాల శ్రీనివాస్, మర్యాల లింగం, అత్తెల్లి శ్రీనివాస్, శ్రీ కృష్ణాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

పద్మశాలీలు అన్ని రంగాల్లో ఎదగాలి

- అడిషనల్ పీపీ ఆత్మ రాములు



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా అదనపు పీపీగా సీనియర్ న్యాయవాది సాదుల ఆత్మ రాములును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వేళ పద్మశాలి సమాజం నంగునూరులో ఆదివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ రాములు మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేట జిల్లా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించిందని, తనకు బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవిని బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని, పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని, ప్రభుత్వం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా వమ్ముచేయబోనని ప్రమాణం చేశారు. అలాగే తన అధికారాలను సత్ప్రయోజనాలకు ఉపయోగించబోనని, పద్మశాలి సమాజ కీర్తి ప్రతిష్టలను మరింత పెంచేలా వృత్తి ధర్మాన్ని పాటిస్తానని పేర్కొన్నారు. అనంతరంఇటీవల ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఎగ్జామినేషన్స్ (ఏఐబిఈ) లో ఉత్తీర్ణత సాధించిన కారంపూరి రాజేశ్ నుసన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజ అధ్యక్షులు రచ్చ సిద్ధు, అధ్యక్షులు దాసరి రామలింగం, మాజీ అధ్యక్షులు దాసరి రవికుమార్, ఆకుబత్తిని రాము, ఆరగొండ శశికుమార్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

- భార్య అక్కడికక్కడే మృతి, భర్త పరిస్థితి విషమం

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన సంఘటన భార్యా అక్కడికక్కడే మృతి చెంది భర్త పరిస్థితి విషమంగా మారింది. ఈ సంఘటన గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామ శివారు పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ బ్రాహ్మణ బంజేరుపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు సుతారి కిష్టయ్య, సుతారి సత్తవ్వలు భార్యాభర్తలు ఇద్దరు కాసులాబాద్ గ్రామానికి బయలుదేరారు. కాసులాబా దులోని క్షతగాత్రుడు కిష్టయ్య అన్న మూడు రోజుల క్రితం చనిపోవడంతో చిన్నకర్మకు అటెండ్ అయ్యేందుకు వెళ్తున్నా క్రమంలో అహ్మదీపూర్ పెట్రోల్ బంకు సమీపానికి వెళ్లే సమయంలో వెనుక నుండి వచ్చిన లారీ వారు ప్రయాణిస్తున్న వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. దీంతో భార్య సత్తవ్వ(50) శరీర అవయవాలు తెగిపడి అక్కడికక్కడే మీకు చెందింది భర్త కిష్టయ్య రెండు కాళ్ల తీవ్ర గాయాల య్యాయి. సుతారి కిష్టయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం గజ్వేల్ మండల మాజీ జెడ్పిటిసి అంగ మల్లేశం క్షతగాత్రున్ని 108 వాహనంలో గాంధీ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి పెళ్ళైన కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటన పై కేసు నమోదు చేసుకున్న గజ్వేల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో పడి బాలుడు మృతి

నవతెలంగాణ-జగదేవపూర్



పెంపుడు కుక్కకు స్నానం చేయించడానికి చెరువుకు తీసుకెళ్లిన బాలుడు మృతి చెందిన సంఘటన జగదేవపూర్ మండలం పరిధిలోని మందాపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, ఎస్ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నిమ్మల అరవింద్ (17) రోజు మాదిరిగానే ఆదివారం ఉదయం తన గ్రామంలో ఉన్న బతుకమ్మ కుంట వద్దకు వారి పెంపుడు కుక్కలకు స్నానం చేయించడానికి వెళ్ళాడు. అట్టి చెరువులో గ్రామానికి చెందిన లింగాల వెంకటయ్య చేపల కోసం వలవేసి ఉంచగా, అరవింద్ కుక్కలకు స్నానం చేయించుచుండగా లింగాల వెంకటయ్య తన చేపల వలను బయటకు లాగమని అరవింద్‌కు చెప్పగా అరవింద్ ఈత కొట్టుకుంటూ లోపలికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. గమనించిన గ్రామస్తులు వెంటనే నీటిలోకి దిగి అతని వెలికితీయగా అప్పటికి అరవింద్ మృతి చెందాడు. నిర్లక్ష్యంగా వ్యవరించి నీళ్ల లోపలికి వెళ్ళమని చెప్పిన లింగాల వెంకటయ్యపై తగు చర్యలు తీసుకోమని మృతుని తండ్రి వెంకటేష్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలియజేశారు.

26న పశువుల, కూరగాయల వారసంత వేలం

-పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పశువుల, కూరగాయల వారసంత 2025-26 ఏడాది నిర్వహణకు ఈ నెల 26న గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వేలం పాట నిర్వహిస్తున్నట్టు పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి ఆదివార ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు పశువుల సంతకు రూ.20 వేలు, కూరగాయల సంతకు రూ.12 వేలు ధరఖాస్తుగా చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చునని ప్రనీత్ రెడ్డి పేర్కొన్నారు.

వధువరులను ఆశీర్వదించిన హరీశ్‌రావు



నవతెలంగాణ-నంగునూరు

నవతెలంగాణ సీనియర్ విలేకరి సొప్పరి రాములు-మంజుల రెండో కుమారుడు హరిచరణ్ - కృష్ణవేణిల వివాహం ఇటీవలే జరిగిన విషయం తెలిసిందే. ఆదివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు విలేకరి ఇంటికి వెళ్ళి వధూవరులను ఆశ్వీర్వదించారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేలేటి రాధాక్రిష్ణ శర్మ, కొండం సంపత్ రెడ్డి, పాల సాయి రాం, గుండు భూపేష్, నంగునూరు సొసైటి చైర్మెన్ కోల రమేశ్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మెన్ కడవెర్గు రాజనర్సు, మాజీ కౌన్సిలర్లు బర్ల మల్లిఖార్జున్, అరవింద్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన నీల సాయిలు (45) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం బీఆర్ఎస్ బీసీసెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పాములపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్, చిన్న బోయిని మురళి కృష్ణ, నీల నర్సింలు, కిష్టయ్య కొట్టాల మహేష్ , తదితరులున్నారు.

ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సిద్ధిపేట

చిన్నకోడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు పొన్నాల రాజేష్, కొమ్ము ప్రశాంత్, నముండ్ల వినోద్ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్ నగరి ప్రీతం జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, నాయకులు పరశురాం, రాజు, భూపతిరెడ్డి, వెంకట్, ప్రశాంత్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-రాయపోల్

బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగిందని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ అన్నారు. ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన గూని ఎల్లం కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, పాల్గొన్నారు.

నూతన ఏడాది పంచాంగం ఆవిష్కరణ

నవతెలంగాణ-కొండపాక

విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో గాయత్రీ మాత విశ్వకర్మ దేవాలయంలో విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ బ్రహ్మశ్రీ రాళ్ల బండి లంకేశ్వర చార్యులు రచించిన స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర కార్యదర్శి భూర్గోజు భాలబ్రహ్మము ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోట ప్రభాకర్ ఆచారి ఉపాధ్యక్షులు పందోట విష్ణుమూర్తి చార్యులు కర్ణ కంటి బ్రహ్మానందం చారి రాఘవాచార్యులు దయాకర చారి, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు మధుకు గౌరవ డాక్టరేట్



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు చల్లగుండ్ల మధుకు విద్యా, సామాజిక , సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ జర్మనీ వారు గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. మార్చి 23 శనివారం తమిళనాడులోని పాండిచ్చేరిలో షెన్ బగా హోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ చీఫ్ డైరెక్టర్ డా.ప్రభు రాజేంద్రన్, రిజిస్టార్ డా.గోపి కన్నన్, ప్రెసిడెంట్ వైభవ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్ మైసూర్ డాక్టర్ అంబికా నజరేత్ చేతుల మీదుగా డాక్టరేట్‌ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ సాంస్క్రిట్ ఏన్షియంట్ యోగ, యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ చెల్లదురై, చైర్మెన్ ఆఫ్ సివోనా హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ కోయంబత్తూర్ డాక్టర్ లక్ష్మికాంతన్, నేషనల్ ప్రెసిడెంట్ నేషనల్ రైట్స్ ఆర్గనైజేషన్ డాక్టర్ ఖదీర్వెల్ , డా.కిమ్ , సురేష్ బాబు, దేవేంద్రన్, తదితరలు మధును అభినందించారు.

కాంగ్రెస్ పాదయాత్రతో జంకుతున్న బీఆర్ఎస్

- గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఆయన కూతురు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంకుంట ఆంక్ష రెడ్డి చేపట్టిన చలో రాజ్ భవన్ (ప్రజా పోరు యాత్ర) విజయవంతం అవుతుంటే భయంతో ప్రజలలో తమ పార్టీ అధినేత గజ్వేల్ శాసనసభ్యులు కేసీఆర్ చులకన అవుతారని కొందరు బీఆర్ఎస్ నాయకులు పాదయాత్ర గురించి తప్పుడు ప్రచారం సోషల్ మీడియాలో వాట్సఅప్ గ్రూపుల్లో చేస్తున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. నర్సారెడ్డి కారు బైకు పై పాదయాత్ర చేస్తున్నట్టు ప్రచారం చేయటం సిగ్గుచేటు, నర్సారెడ్డికు నడుము నొప్పి ఉన్న మాట వాస్తవం వ్యక్తిగత విషయాన్ని సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు అని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజహర్, గుంటుకు శ్రీను, నాంపల్లి బాబూ రావు, ముక్తార్, కొడకండ్ల బాలు, అనంతరావు పల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చేందుకు నర్సారెడ్డి పాదయాత్ర చేయాలి

- బీఆర్ఎస్ గజ్వేల్ నాయకులు

నవతెలంగాణ-గజ్వేల్ : ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నర్సారెడ్డి పాదయాత్ర చేయాలని బీఆర్ఎస్ గజ్వేల్, కొండపాక, ములుగు మండలాల అధ్యక్షులు బెండ మధు, నూనె కుమార్ యాదవ్, జుబేర్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఎందుకు అమలు చేయలేదని వాటికోసం నర్సారెడ్డి కుటుంబం పాదయాత్ర చేయాలని సూచించారు. కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చేశారని దేశమంతా కోడై కోస్తుందని చెప్పారు. పాదయాత్ర చేయడం లేదని కారు, బైక్ లపై వెళ్తూ గ్రామ సమీపంలో నర్సారెడ్డి దిగి నడుస్తున్నారని వారు పేర్కొన్నారు. కేసీఆర్‌పై మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి డబ్బుల కోసం పనిచేస్తారు తప్ప ప్రజల కోసం కాదని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు నర్సింగరావు, ఎల్లయ్య, కనకయ్య, ఉమర్, శ్రీనివాస్ గౌడ్, నవాజ్ మీరా తదితరులు పాల్గొన్నారు



ఒగ్గు కళాకారుడు సారయ్యకు డాక్టరేట్ ప్రధానం



నవతెలంగాణ-మద్దూరు

ఒగ్గు కథ కళాకారుడు రాగుల సారయ్యకు యూనిటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పేస్ కౌన్సిల్ (నైజీరియా) సౌజన్యంతో తమిళనాడు రాష్ట్రం పాండిచ్చేరిలో షైన్ బాగ్ కన్వెన్షన్ హాల్లో డాక్టరేట్ ప్రధానం చేశారు. మండ ˊలంలోని లద్నూర్, గ్రామానికి చెందిన రాగుల సారయ్య, ఒగ్గు కథను నాడు పల్లె నుండి నేడు ఢిల్లీకి దాకా తీసుకువెళ్లారు. ఒగ్గుకథతో అనేక జాతీయ అంతర్జాతీయ వేదికలపైన కంచుకంఠమై అందరిని మంత్రముగ్ధులను చేసేవారని గత 30 ఏండ్లుగా భాగవతం నుండి మొదలుకొని ఒగ్గు కథనే జీవనాధారంగా చేసుకొని మల్లన్న పట్నాలు బీరప్ప కథలు, తదితర వంటి కథలను అలవోకగా రాగుల సారయ్య కథలు చెప్పేవాడు ఒగ్గు కథ కళాకారుడు రాగుల సారయ్యకు డాక్టరేట్ రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





నవతెలంగాణ-చేర్యాల

పదో తరగతి 1989-90 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యా యులను శాలువా, మెమోంటోలతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లా డుతూ.. 35ఏండ్లు గడిచినప్పటికీ తాము నేర్పిన విద్యా బుద్ధులను అలవర్చుకున్న విద్యార్థులు తమను గుర్తుం చుకొని ఈ కార్యక్రమానికి పిలవడం ఎంతో సంతోషం గా ఉందని ఆనంద భాష్పాలతో తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నాడు ఉపాధ్యాయులు నేర్పిన విద్యాబుద్ధులే నేడు తాము ఈ స్థాయిలో ఉండడానికి కారణం అయ్యాయని, తాము బతికున్నంత వరకు వారి సేవలను మరువలేమని తెలిపారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానిక జడ్పిహెచ్ఎస్ పెద్ద మ్మ గడ్డ బాలుర పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశా లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో జరగగా ఆనాటి 17 మంది ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1972-1975 బ్యాచ్‌కు చెందిన పూర్వ



విద్యార్థులు ఆదివారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్మెన్ నందిని సిద్ధారెడ్డి మాట్లాడుతూ.. డిగ్రీ కళాశాల సిద్దిపేటలో డిగ్రీ పూర్తయిన తర్వాత మళ్లీ 50 సంవత్సరాల తరువాత ఈ విధంగా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మేము ఈ రోజు ఇంత గొప్ప స్థాయికి రావడానికి మా గురువులే కారణమని తల్లి, తండ్రి తరువాత ఎవరైనా గురువులను గౌరవించాలన్నారు. జీవితాంతం మా గురువులకు రుణ పడి ఉంటామని తెలియజేశారు. అలాగే గురువులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులందరినీ కలుసుకోవడం చాలా సంతోషకరం అన్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో 1972-1975 బ్యాచ్ సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ జగన్మోహన్ రెడ్డి, గాల్ రెడ్డి, నాగభూషణం,అంజయ్య, జయసూర్య , రామచందర్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలో రామవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 2000-2001 బ్యాచ్‌కు చెందినటువంటి పదవ తరగతి పూర్వ విద్యార్థులందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివా రం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో భాగంగా విద్య బోధించిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి శాలువలతో సన్మానించి, వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఆనాడు విద్య అభ్యసించిన విద్యార్థు లంతా ఇప్పుడు మంచి స్థాయికి ఎదగడం చాలా సంతో షకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, అరు ణ భాయ్, రాజమణి, భూమలింగం, లక్ష్మారెడ్డి, కల్ రామ్ నాయక్ , కిషన్, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలే కీలకం

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలయ్య



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని చౌటకుంట తండా పరిధిలోని యువసేన యూత్ ఆధ్వర్యంలో జరిగినటువంటి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. గత కొన్ని రోజులుగా సాగినటువంటి ఈ టోర్నమెంట్ లో ఫైనల్‌గా మల్లంపల్లి జనగాం జట్టుకు మధ్య హెూరాహెూరి పోరు సాగింది. ఎంతో ఆసక్తిగా సాగిన ఈ మ్యాచ్‌లో మల్లంపల్లి 7రన్స్ తేడాతో విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య హాజరై క్రీడాకారులకు, ట్రోపీలతో పాటు రూ.30 వేల ప్రైజ్ మనీ అందించారు. ఈ కార్యక్రమంలో భూక్య నరసింహ నాయక్, గణేష్ నాయక్, లింగంపల్లి సారయ్య, బానోతు వెంకటేష్, మంద పరశురాములగౌడ్, గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో మొక్కజొన్న పంట నేలపాలు

- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఆరుకాలం పండించిన పంట చేతికందే సమయంలో వర్షం దెబ్బతో నేలపాలు అయింది. మిరుదొడ్డి మండలం కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షానికి మొక్కజొన్న మొత్తం నేలకొరడంతో రైతు కన్నీరు మున్నీరయ్యారు. మిరుదొడ్డి గ్రామానికి చెందిన మొగుళ్ల కనకయ్య మొక్కజొన్న రాత్రి సమయములో కురిసిన వర్షానికి సుమారుగా రెండు ఎకరాల మొక్కజొన్న పంట నెలకొరగడంతో పంట మొత్తం నష్టపోయినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నష్టపోయిన రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

నర్సారెడ్డి పాదయాత్రకు రాయపోల్ కాంగ్రెస్ నాయకుల సంఘీభావం



నవతెలంగాణ-రాయపోల్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి రావాలని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి చేస్తున్న పోరుబాట పాదయాత్రక రాయపోల్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలపడం జరిగిందని రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అప్పటి సుధాకర్ అన్నారు. ఆదివారం నర్సారెడ్డి పాదయాత్రలో కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ సమస్యలు అభివృద్ధిపై ప్రభుత్వంతో పోరాడి పరిష్కరించాల్సిన సమయంలో ఫామ్ హౌస్ కి పరిమితం కావడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినట్లే అన్నారు. అలాంటి కేసీఆర్‌కు ఎమ్మెల్యే పదవి అవసరమా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి, లక్ష్మారెడ్డి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుమారున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తొగుట

మండలంలోని లింగంపేట మాజీ సర్పంచ్ గొడుగు అంజయ్య కుమారుడు గొడుగు మోహన్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై సికింద్రాబాద్ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు సిరివెరి మల్లారెడ్డి నాయకులు మంగ నరసింహులు యాదగిరి తదితరులు ఉన్నారు.



మల్లన్న అగ్ని గుండాలకు భారీ ఏర్పాట్లు

నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న జాతర ముగింపు సందర్భంగా అగ్ని గుండాల కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆలయ వర్గాలు భారీ ఏర్పాట్లు చేశాయి. తోట బావి ప్రాంగణంలో భారీ కేడ్లను ఏర్పాటు చేశారు. అగ్ని గుండాలపై నుండి భక్తులు నడిచే విధంగా అన్ని సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమానికి పటిష్టమైన భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై రాజు తెలిపారు



బీఆర్ఎస్ రజతోత్సవ సమావేశనికి హాజరైన నాయకులు

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

కరీంనగర్‌లో ఆదివారం జరుగుతున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సన్నాహక సమావేశానికి హుస్నాబాద్ నాయకులు తరలి వెళ్లారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ మాజీ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న, మాజీ ఎంపీపీ లకావత్ మానస, మండల అధ్యక్షుడు గంగం మదన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



ఘనంగా ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు జన్మదిన వేడుకలు







నవతెలంగాణ-సిద్ది పేట

మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలను ఆదివారం సిద్దిపేటలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ.. ప్రజా నాయకుడు రఘునందన్ రావు అని కొనియాడారు. ఎంపీ పుట్టినరోజు సంబరాలు నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి వీరేశం, గోనె మార్కండేయులు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమా రెడ్డి, బొడ్డు సునీల్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు జన్మదినం సందర్భంగా గౌచ్చిబౌలిలో వారి నివాసంలో గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మన్నెం శశిధర్ రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, గజ్వేల్ పట్టణ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాడి జశ్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు జన్మదిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాడి జశ్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణ కేంద్రంలోగల కృష్ణాలయంలో రఘునందన్‌రావు పేరు మీద అర్చన చేయించి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రఘునందన్ రావు జన్మదిన సందర్భంగా ఇందిరాపార్క్ చౌరస్తాలో 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జస్వంత్ రెడ్డి, ఎల్లురామిరెడ్డి, నియోజకవర్గ నాయకులు బండారు మహేష్, ఉప్పల మధుసూదన్, పిడిచేటి వెంకటరెడ్డి, దేవేందర్ చౌదరి కోదండమ్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి ఎంపీ నివాసంలో కలసి పూల గూచ్ఛాన్ని అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులున్నారు.



నవతెలంగాణ-జగదేవపూర్

పోరాటాల గడ్డ మీద పొడిసిన జన సూర్యుడు అన్యాయం అన్న పదాన్ని సహించని నాయకుడు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావును తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు బీజేవైఎం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీధర్ పటేల్ తెలిపారు. కలిసిన వారిలో జిల్లా సీనియర్ నాయకులు సుంకు కుమార్ ,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి లంబ నాగరాజు, తదితరులు ఉన్నారు.